మంగళవారం 21 మే 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ముగిసిన ఐదో దశ పోలింగ్ 11

లోయలో పడ్డ వ్యాన్ - 17 మంది మృతి 11

# 150 పేజీల్లో ఏముంది?

- సిట్ రిపోర్టుపై ఉత్కంఠ
- డీజీపీకి నివేదిక అందించిన ఐజీ వినీత్
- 48 గంటలపాటు ఉరుకులు పరుగులు
- నాలుగు బృందాలుగా అధ్యయనం..
- పోలీస్ వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్న నివేదిక?
- అందుకు కారణాలనూ విశ్లేషించిన వైనం
- ఇది ప్రాథమిక దర్యాప్తు నివేదిక మాత్రమే...
- లోతైన దర్యాప్తునకు సిట్ గడువు కోరనుందా?
- ఈసీ నిర్ణయంపై అన్ని వర్గాల్లో ఆసక్తి

2



## ఉక్కిరిబిక్కిరి!

- పోలీసులకు సిట్ లోతైన ప్రశ్నలు..
- ఈసీ అడిగిన కోణంలోనే దర్యాప్తు

2







## జగన్ 'రెడ్డి' కులస్వామ్యం

- ముఖ్యమంత్రితో పాటు చీఫ్ సెక్రటరీ, డీజీపీలది మొదటిసారిగా ఒకటే సామాజికవర్గం
- సున్నిత జిల్లాల పోలీస్ బాస్‌లది కూడా అదే సామాజికవర్గం
- ఈసీ వేటుకు గురైన 40 మంది పోలీస్ అధికారుల్లో 42 శాతం మందిది అదే సామాజికవర్గం
- పోలింగ్ రోజు నుంచి జరిగిన హింసకు కారణం కూడా వారే
- ఈసీపై ఆరోపణలు చేస్తున్న ముఖ్యమంత్రి

3

## విశాఖ ఘటనపై చర్యలు తీసుకోండి

- సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ

4



## టీడీపీ ముసుగులో సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు

- కఠిన చర్యలు తీసుకోవాలని సీఐడీ చీఫ్‌కు వర్ల రామయ్య ఫిర్యాదు

5

## పల్నాడులో నిప్పుపెట్టి తప్పుడురాతలా?

- వాస్తవాల నిర్ధారణకు వైసీపీకి నరసరావుపేట ఎంపీ ఛాలెంజ్
- అందరి కాల్‌డేటాను సిట్ పరిశీలించాలి
- తప్పు చేస్తే నాపైనా కేసు పెట్టండి
- పల్నాడు హింసపై వైసీపీ నేతలు, సాక్షి మీడియా తప్పుడు ప్రచారం
- ఎస్పీకి, మా కుటుంబానికి ఎట్టి సంబంధం లేదు
- కులం, వర్గం పేరుతో తప్పుడురాతలు
- పరువునష్టం దావా వేస్తానన్న శ్రీకృష్ణదేవరాయలు

6

## చంద్రబాబు అమెరికా ప్రయాణంపై అబద్ధపు రాతలు

- విదేశీ ప్రయాణాలపై ఎటువంటి షరతులు విధించని కోర్టులు
- అయినా, అవినీతి పత్రిక 'సాక్షి'లో అసత్య కథనం

3

## పల్నాడులో దాడులు వైసీపీ పాపమే

- చంద్రబాబుపై, టీడీపీపై తప్పుడు ఆరోపణలు
- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల విమర్శలు

4

## హింసకు పూర్తిబాధ్యత సీఎస్‌దే

- అధికారుల తప్పులకు పోస్టల్ బ్యాలెట్లు ఇన్‌వాలిడ్ కాకుండా చూడాలి
- విశాఖలో బాధితులకు అండగా నిలిచిన విష్ణుకుమార్ రాజు, మీడియాపై అక్రమ కేసులు
- ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై అభూత కల్పనలతో సాక్షి మీడియా విషప్రచారం
- చర్యలు తీసుకోవాలని సీఈఓను కోరిన టీడీపీ నేతలు

5

# 150 పేజీల్లో ఏముంది?

అమరావతి (చైతన్యరథం): ఏపీలో ఎన్నికల హింసకు కారకులెవరో నిగ్గు తేల్చాలన్న ఈసీ ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన పని పూర్తి చేసింది. పోలింగ్ రోజు, తర్వాత చోటుచేసుకున్న హింసపై ప్రాథమిక నివేదికను సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ సోమవారం సాయంత్రం డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు అందచేశారు. మూడు బృందాలుగా విడిపోయిన సిట్ అధికార్లు, మూడు జిల్లాల్లో రెండు రోజులపాటు క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి, ఆదివారం అర్ధరాత్రి వరకూ ప్రత్యేక దర్యాప్తు కొనసాగించారు. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో 33 హింసాత్మక ఘటనలను క్షుణ్ణంగా పరిశీలించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. ఈ ఘటనల ఆధారంగా రూపొందించిన 150 పేజీల ప్రాథమిక దర్యాప్తును డీజీపీకి అందించారు. ఎన్నికల దమనకాండపై రెండు రోజులపాటు విచారణ జరిన సిట్.. అల్లర్లు జరిగిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులు, పోలీసుల నుంచి వివరాలు సేకరించడం తెలిసిందే. హింసాత్మక ఘటనలపై పోలీసులు నమోదు చేసిన కేసులలో కొన్ని సెక్షన్ల మార్పుపైనా సిట్ టీం.. తమ నివేదికలో కొన్ని సిఫార్సులు చేసినట్టు తెలుస్తోంది. అలాగే, కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అంశంపైనా నివేదికలో సమాచారం పొందుపర్చారని విశ్వసనీయ వర్గాల సమాచారం. సిట్ అందించిన 150 పేజీల ప్రాథమిక దర్యాప్తు నివేదికను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సోమవారం రాత్రికే నివేదికను సీఈసీ, ఎన్నికల సంఘం సీఈవోకు అందచేస్తారని పోలీస్ వర్గాల సమాచారం.

ఆగమేఘాల మీద నివేదిక..

రాష్ట్రంలో ఎన్నికలకు ముందు, తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలకు బాధ్యులెవరో నిగ్గు తేల్చాలంటూ మూడు రోజుల క్రితమే ఏపీ ప్రభుత్వానికి ఈసీ సీరియస్ ఆదేశాలివ్వడం తెలిసిందే. ఎన్నికల హింసపై 48 గంటల్లో నివేదిక సమర్పించాలన్న ఈసీ ఆదేశాలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నియమించిన సిట్ బృందం.. ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ఆగమేఘాల మీద దర్యాప్తు పూర్తి చేశారు. నాలుగు బృందాలుగా విడిపోయిన సిట్ అధికారులు పల్నాడు, నరసరావుపేట, తిరుపతి, తాడిపత్రి ప్రాంతాల్లో పర్యటించి హింసాత్మక ఘటనలకు కారణాలను విశ్లేషించారు. పలువురు నేతలు, స్థానికులు, పోలీసులను విచారించారు. హింసాత్మక ఘటనలు జరిగిన ప్రాంతాల పరిధిలోని ఠాణాల్లో నమోదైన 33 ఎఫ్ఐఆర్లను పరిశీలించారు. 300మంది హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నట్లు నిర్ధారించుకున్నారు. 100 మందిని ఇప్పటికే అరెస్ట్ చేశారని, పరారీలోవున్న వాళ్లకోసం పోలీస్ బలగాలు గాలింపు చేపట్టాయని సిట్ నివేదికలో పొందుపర్చినట్లు సమాచారం.

## సిట్ రిపోర్టుపై ఉత్కంఠ

డీజీపీకి నివేదిక అందించిన ఐజీ వినీత్

48 గంటలపాటు ఉరుకులు పరుగులు

నాలుగు బృందాలుగా అధ్యయనం..

పోలీస్ వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్న నివేదిక?

అందుకు కారణాలనూ విశ్లేషించిన వైనం

ఇది ప్రాథమిక దర్యాప్తు నివేదిక మాత్రమే...

లోతైన దర్యాప్తునకు సిట్ గడువు కోరనుందా?

ఈసీ నిర్ణయంపై అన్ని వర్గాల్లో ఆసక్తి



డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు నివేదికను అందచేస్తున్న సిట్ బాస్ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్

## సిట్ పనితీరు ఇలా...

అమరావతి (చైతన్యరథం): నాలుగు బృందాలుగా విడిపోయిన సిట్ సభ్యులు, అలర్లు జరిగిన ప్రాంతాల్లో పర్యటించారు. పల్నాడులో అడిషనల్ ఎస్పీ సౌమ్యలత నేతృత్వంలో రెండు బృందాలు, తిరుపతి చంద్రగిరిలో ఒక బృందం, అనంతపురం తాడిపత్రిలో మరో బృందం పర్యటించింది. డీఎస్పీ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలతో ప్రతీ బృందం క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ చేపట్టింది. అదే సమయంలో.. సిట్ బాస్, ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్, ఏసీబీ ఎస్పీ రమాదేవి, ఏసీబీ అడిషినల్ ఎస్పీ సౌమ్యలత, ఏసీబీ డిఎస్పీ రమణమూర్తి, సీఐడీ డిఎస్పీ వి శ్రీనివాసులు, ఒంగోలు ఏసీబీ డిఎస్పీ శ్రీనివాసరావు, తిరుపతి ఏసీబీ డీఎస్పీ రవిమనోహరా చారి, సీఐ వి.భూషణం, ఇంటిలిజెన్స్ సీఐ వెంకటరావు, ఏసీబీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, టీఐ శ్రీనివాస్ తదితరులు హెడ్ క్వార్టర్స్‌నుంచే ఎప్పటికపుడు నాలుగు బృందాల సమాచారాన్ని తీసుకున్నారు. ఆ సమాచారంతో నివేదిక సిద్ధం చేసే పనిని మరో అదనపు ఎస్పీకి అప్పగించారు. ఎన్నికల హింసకు సంబంధించి రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఇబ్బడిముబ్బడి ఫిర్యాదులనూ హెడ్‌క్వార్టర్స్‌లోనే స్వీకరించారు.

దర్యాప్తులో భాగంగానే పోలీసులకు సిట్ బృందాలు పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

సిట్ దర్యాప్తులో అసలు వాస్తవాలు..!

ఎన్నికల హింసను రాష్ట్ర పోలీస్ యంత్రాంగం చాలా తేలిగ్గా తీసుకుందన్నది సిట్ నివేదిక సారాంశం. అంతేకాదు సంఘటనల తీవ్రతలనుబట్టి పెట్టాల్సిన సెక్షన్లు పెట్టలేదని, కొందరు పోలీస్ అధికారులు, సిబ్బంది అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని ప్రత్యేక దర్యాప్తు బృందం సేకరించిన సమాచారాన్ని బట్టి తేటతెల్లమవుతోంది. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో మహిళా ఏజెంట్లపై కత్తులతో దాడులు, ప్రతిపక్ష కార్యకర్తల ఇళ్లకు వెళ్లి పిల్లల మెడపై కత్తిపెట్టి టీడీపీ ఏజెంట్‌ను బయటకు రప్పించడం, నరసరావుపేటలో ఏకంగా టీడీపీ అభ్యర్థి వాహనంపైనే దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడడం వంటి ఉదంతాలను తీవ్రమైనవిగా పోలీసులు పరిగణించలేదన్నది నివేదిక సారాంశంగా కనిపిస్తోంది. మారణాయుధాలతో దాడులకు దిగిన వ్యక్తులపై హత్యాయత్నం కేసులు నమోదు చేయలేదన్న విషయాన్ని మాచర్లలో నమోదైన ఎఫ్ఐఆర్‌లలో సిట్ గమనించిందని చెబుతున్నారు.

క్షేత్రస్థాయి పర్యటనలో కీలక సమాచారాన్ని రాబట్టిన సిట్, సీసీ కెమెరాల ఫుటేజీలనూ క్షుణ్ణంగా పరిశీలించింది. హింసాత్మక ఘటనలను ముందస్తుగా ఊహించడంలో పోలీస్ ఉన్నతాధికారుల వైఫల్యంపైనా ఆరా తీయాలన్న ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. సిట్ బృందాలు ఆ కోణంలోనూ దర్యాప్తు కొనసాగించాయి. సస్పెన్షన్‌కు గురైన పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్, అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌ల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ నివేదికలో పొందుపర్చినట్టు విశ్వసనీయ సమాచారం. అదేవిధంగా హింసను నియంత్రించేందుకు పోలీసులు ఎలాంటి ప్రణాళిక అమలు చేశారన్న ఈసీ ప్రశ్నకు జవాబుగా.. హింసాత్మక ఘటనల సమయంలో పోలీసుల ఉదాసీనతను ఎత్తి చూపుతూ లోతైన అధ్యయనాన్ని నివేదికలో పొందుపర్చినట్టు సమాచారం. పైగా.. నేర స్వభావం కలిగిన వ్యక్తులని బైండోవర్ చేయడంలో పోలీస్ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్న బాధితుల అభిప్రాయాల ఆధారంగానూ.. నివేదికను రూపొందించినట్టు విశ్వసనీయ వర్గాల నుంచి వినిపిస్తోంది. కొందరు అధికారులు హింసాత్మక ఘటనలు జరుగుతాయని తెలిసీ ఆలస్యంగా వెళ్లారని, స్థానిక రాజకీయ నేతలతో కుమ్మక్కైన ఉదంతాలనూ సిట్ ప్రాథమిక నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. అలాగే, ఉద్దేశపూర్వకంగానే హింసను ప్రేరేపించారని, కర్రలు, రాళ్లు వంటివి ముందుగా సిద్ధం చేసుకోవడం ద్వారా ఈ అంశం స్పష్టమవుతుందని సిట్ దర్యాప్తు నివేదికలో పేర్కొంది. ఈ విషయం పోలీసులకు తెలిసినా.. నిర్లక్ష్యం వహించడం వల్లే నేర మూకలు రెచ్చిపోయాయన్న వాదనను నివేదికలో పొందుపర్చినట్టు చెబుతున్నారు.

ఈసీ నిర్ణయంపై ఉత్కంఠ

ఏపీ ఎన్నికల హింస నిగ్గుతేల్చడానికి ఏర్పాటైన సిట్‌కు ఎన్నికల కమిషన్ ఇచ్చిన గడువు రెండు రోజులే. 48 గంటల గడువు సమాచార సేకరణకే సరిపోవడంతో లోతైన దర్యాప్తు కోసం మరికొంత గడువు కావాలని సిట్ బృందం డీజీపీని కోరే అవకాశాలు లేకపోలేదు. గడువు తక్కువ ఉన్న కారణంగా, ప్రధాన ఘటనలకు సంబంధించిన దర్యాప్తును మాత్రమే సిట్ సమీక్షించింది. అసలు అల్లర్ల వెనుక ఉన్న కుట్రను ఛేదించాలన్నా.. హింసను ప్రేరేపించిన రాజకీయ వర్గాల నిగ్గు తేల్చాలన్నా లోతైన దర్యాప్తు అవసరం. ఈ నేపథ్యంలో మరికొంత గడువు పొడిగించాలని సిట్ బాస్ వినీత్ బ్రిజ్‌లాల్ కోరే అవకాశాలు లేకపోలేదు. అయితే గడువు పొడిగింపు అనేది ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తనకు అందిన సిట్ నివేదికను ఈసీకి పంపాల్సి ఉంది. సిట్ ప్రాథమిక నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు ఉంటాయా? లేదంటే పూర్తిస్థాయి దర్యాప్తు నివేదికకు గడువిస్తారా? అనేది ఎన్నికల సంఘం పరిధిలోని అంశం. ఏదేమైనా ఈసీ నిర్ణయం కోసం అన్నివర్గాలు ఆసక్తిగా చూస్తున్నాయి.

---

## ఉక్కిరిబిక్కిరి!

### పోలీసులకు సిట్ లోతైన ప్రశ్నలు..

### ఈసీ అడిగిన కోణంలోనే దర్యాప్తు

### పరిధి దాటకుండా నివేదిక పొందుపర్చిన వైనం

అమరావతి (చైతన్యరథం): ఎన్నికల హింస కారణాల అన్వేషణకు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన సిట్ బృందాలు స్థానిక పోలీసులను లోతుగా ప్రశ్నించి కీలక సమాచారం రాబట్టినట్టు తెలుస్తోంది. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని పదేపదే చెప్తూ వచ్చిన ఈసీ.. ఏపీలో ఎన్నికల హింస చెలరేగడంలో మూడు ప్రశ్నలు సంధించింది. సిట్ దర్యాప్తు సైతం ఈసీ సంధించిన ప్రశ్నలకు జవాబు వెతికే దిశగానే సాగినట్టు కనిపిస్తోంది. ఘర్షణలకు దారి తీసిన పరిస్థితులు? సకాలంలో దాడులను అరికట్టలేకపోవడానికి కారణం? ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గాల్సి వచ్చింది? సంఘటన తర్వాత ఎంతమందిపై చర్యలు తీసుకున్నారంటూ పోలీసుల నుంచి సిట్ బృందాలు లోతుగా కూపీలాగాయి. సిట్ దర్యాప్తు విధానం ఇప్పుడు పోలీస్ వర్గాలో గుబులు రేపుతోంది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో సిట్ అధికారులను కలిసేందుకు వచ్చిన పాలకపక్షం నేతలకు తక్షణం అనుమతించి.. విపక్ష నేతలు కలిసేందుకు గంటల తరబడి ఎదురు చూసేలా చేసిన స్థానిక పోలీసుల వైఖరినీ సిట్ బృందం గమనించింది.

నరసరావుపేట రూరల్ స్టేషన్లో ఆదివారం ఉదయం 10 గంటలకు మొదలైన సిట్ సభ్యుల విచారణ అర్ధరాత్రి వరకూ కొనసాగింది. రూరల్ సర్కిల్ పరిధిలో మొత్తం నాలుగు ఘటనలు చోటు చేసుకున్నాయి. వీటిలో.. దొండపాడు పోలింగ్ కేంద్రం వద్ద తెదేపా ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎంఎల్ఏ అభ్యర్థి చదలవాడ అరవిందబాబుల కార్లపై రాళ్ల దాడి జరిగింది. అంతేకాకుండా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లనివ్వకుండా ఇద్దరినీ అడ్డుకోవడమే కాకుండా తోసేశారు. నూజండ్ల మండలం పమిడిపాడులో వైకాపా వర్గీయులు తెదేపాపై దాడి చేశారు. వీటి వీడియోలను సిట్ అధికార్లు పరిశీలించారు. రూరల్ ఎస్సై అధికారపార్టీతో అంటకాగుతున్నారనే ఆరోపణలున్న నేపథ్యంలో దాడులకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు చేశారు? 41ఏ నోటీసులు ఇచ్చారా? వంటి వివరాలనూ తెలుసుకున్నారు.

కారంపూడిలో శ్రీకాకుళం ఏసీబీ ఏఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సిట్ సభ్యులు ఘటనా స్థలాలను పరిశీలించారు. 14న జరిగిన ఘటన ఠాణాకు సమీపంలోనే అయినా పరిస్థితి చేయిదాటేవరకూ ఏం చేశారని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి ఇరుపార్టీల్లో ఎంతమందిని అరెస్టు చేశారని అడిగి, కొన్ని ఎఫ్ఐఆర్ పత్రాల జిరాక్స్ ప్రతులు తీసుకెళ్లారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు దాచేపల్లి పోలీసు స్టేషనుకు చేరుకుని సీఐ సురేంద్రబాబును విచారించారు. రెండు ఘటనల్లో బాధితులను పోలీసులే కొట్టి, హింసించిన ఘటనపై సీఐని ప్రశ్నించినట్లు సమాచారం.

**తప్పుడు కేసులు పెట్టారు**

చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని రామిరెడ్డిపల్లెలో తెదేపా పోలింగ్ ఏజెంటుపై వైకాపా నేత కొటాల చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలో వైకాపా శ్రేణులు దాడిచేశాయని, అనంతరం కూచివారిపల్లెలో కర్రలు, రాళ్లతో బీభత్సం సృష్టించారని గ్రామస్థులు తమ ఆవేదన వెలిబుచ్చారు. దాడి చేసిన వ్యక్తులను వదిలేసి బాధితులపైనే పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ బృందం విచారణ చేపట్టింది. తిరుపతి జిల్లాలో జరిగిన ఘటనలపై డీఎస్పీ రవిమనోహరాచారి, సీఐ ప్రభాకర్ ఆదివారం విచారణ జరిపారు. చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై శ్రీపద్మావతి వర్సిటీలో జరిగిన దాడి ఘటన, పోలీసులు తీసుకున్న చర్యలను ముందుగా సిట్ అధికారులు పరిశీలించారు. ఎస్వీయూ పోలీస్ స్టేషనుకు వెళ్లి విచారించారు. ఘటన తర్వాత పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకున్నారు? ఎంతమందిపై ఎస్ఐఆర్ నమోదు చేశారు? ఎంతమందిని అరెస్టు చేశారనే విషయాలు పరిశీలించారు. అనంతరం చంద్రగిరి మండలంలోని రామిరెడ్డిపల్లె, కూచివారిపల్లెలో పర్యటించి.. 13వ తేదీ రాత్రి దాడులు జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. దహనమైన కొటాల చంద్రశేఖర్‌రెడ్డి ఇంటిని, వాహనాలను పరిశీలించారు. ఇలా.. సిట్ బృందాలు క్షేత్రస్థాయిలో లోతైన దర్యాప్తు జరపడంతో.. పాలకపక్షానికి అనుకూలంగా పని చేసిన పోలీసు అధికారులకు చెమటలు పడుతోంది.

## కౌంటింగ్ రోజున భద్రత కట్టుదిట్టం



**- పల్నాడు జిల్లా కలెక్టర్**

నరసరావుపేట: ఎన్నికల తర్వాత పల్నాడు జిల్లాలో పరిస్థితులపై ఆ జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల తర్వాత జిల్లాలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. జిల్లాలో అన్ని కేంద్రాలలో పోలింగ్ బాగా జరిగిందన్నారు. అక్కడక్కడా కొన్ని చోట్ల అల్లర్లు జరగటం బాధాకరమన్నారు. కనీసం కౌంటింగ్ కేంద్రాల వద్ద అయినా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవలి అల్లర్లలో గతంలో కేసుల్లో ఉన్న వ్యక్తుల పాత్ర ఉంటే వారి పట్ల మరింత కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి ఇచ్చే అనుమతి పత్రాలను రెండు మూడు రోజుల్లో వారికి అందజేస్తామని తెలిపారు. శాంతి భద్రతల సమస్య రాకుండా ఉండాలనే జిల్లాలో144 సెక్షన్ అమలు చేస్తున్నామని వెల్లడించారు. 144 వలన కొంత ఇబ్బంది ఉన్నా సాధారణ ప్రజలు సహకరించాలని కోరారు.

## గీత దాటితే కఠినచర్యలు

**- పల్నాడు ఎస్పీ మలికా గార్గ్**



నరసరావుపేట: మహిళా ఐపీఎస్ అధికారి మలికా గార్గ్ సోమవారం పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఎన్నికల హింస నేపథ్యంలో, పల్నాడు ఎస్పీ బిందు మాధవ్ పై ఎన్నికల సంఘం సస్పెన్షన్ వేటు వేసింది. బిందు మాధవ్ స్థానంలో మలికా గార్గ్‌ను కొత్త ఎస్పీగా నియమించింది. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్పీ మలికా గార్గ్ మాట్లాడుతూ, జూన్ 4న కౌంటింగ్ సజావుగా జరిగేలా చూడడం తన మొదటి లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో శాంతిభద్రతలు కాపాడడంపై ప్రధానంగా దృష్టి సారిస్తానని తెలిపారు. ఇటీవల కొన్ని ఘటనల కారణంగా పల్నాడులో శాంతిభద్రతలు అదుపు తప్పాయని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని మలికా గార్గ్ హెచ్చరించారు. పల్నాడు జిల్లాలో ప్రశాంతత నెలకొల్పడానికి కృషి చేస్తానని చెప్పారు. పోలీసు అధికారులు తప్పు చేస్తే ఉపేక్షించబోనని, కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

**- ఎస్పీ హర్షవర్ధన్**



తిరుపతి (చైతన్య రథం): ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకూ జిల్లాలో 144 సెక్షన్ కొనసాగుతుందని ఎస్పీ హర్ష వర్ధన్ స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు జరిగేలా చర్య లు తీసుకుంటున్నట్టు చెప్పారు. తిరుపతి జిల్లాలో 60 సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించామని, కౌంటింగ్ రోజు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని హెచ్చరించారు. ఎన్నికల హింసకు సంబంధించి 5 కేసులు నమోదు చేశామని, 54మందిని అరెస్ట్ చేశామని హర్షవర్ధన్ వెల్లడించారు. ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

## జగన్ ఓటమి తథ్యం: పీకే

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ ఓటమి తథ్యమని మరోమారు స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వానికి ఈ ఎన్నికలతో నూకలు చెల్లిపోతాయని చెప్పేశారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు అధికార వైసీపీ శ్రేణుల్లో గుబులు రేపుతున్నాయి. తెలుగుదేశం అధినేత చంద్రబాబు సీఎం కావడం ఖాయమని ప్రశాంత్ కిశోర్ అన్నారు. జగన్ తనకు 151 కన్నా ఎక్కువ సీట్లు వస్తాయని అనుకోవడం భ్రమని.. ఆయన గెలవడం దుర్లభం అని పీకే స్పష్టం చేశారు.

# విశాఖ ఘటనపై చర్యలు తీసుకోండి

### - సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ

- కేసును తప్పుదారి పట్టించిన పోలీసులు
- మీడియాపై అక్రమ కేసులు
- మీడియాపై కేసులు ఎత్తేసి, బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సీఈసీకి, డీజీపీకి కూడా లేఖలు



అమరావతి(చైతన్యరథం): విశాఖలో పోలింగ్ అనంతరం ఒక కుటుంబంపై జరిగిన దాడి ఘటనపై ఎన్నికల సంఘం విచారణ జరిపించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. విశాఖ కంచరపాలెంలో తమకు ఓటు వేయలేదన్న కారణంతో ఓ కుటుంబంపై వైసీపీ నేతలు దాడి చేశారన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు. అందుకు భిన్నంగా ఘటనకు సంబంధించిన వార్తలను ప్రసారం చేసిన మీడియా సంస్థలపై కేసులు పెట్టడాన్ని ఈసీ దృష్టికి తీసుకెళుతున్నామన్నారు. మీడియాపై కేసులు ఎత్తేసి, కేసును తప్పుదారి పట్టించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్‌కుమార్ మీనాకు సోమవారం అచ్చెన్నాయుడు లేఖ రాశారు.

**ఈసీ జోక్యంతో అదుపులోకి**

రాష్ట్రంలో ఎన్నికల అనంతరం పలు ప్రాంతాల్లో జరిగిన హింసపై ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవడంతో పరిస్థితులు అదుపులోకి వచ్చాయి. హింసను అరికట్టడంలో విఫలమైన కొందరు పోలీసులపై ఎన్నికల కమిషన్ చర్యలు కూడా తీసుకుంది. ఈ క్రమంలో తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు విశాఖలో పోలీసులు మీడియాపైనే కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. విశాఖ పట్నంలోని కంచరపాలెంలో వైసీపీకి ఓటు వేయలేదన్న కారణంతో మహిళలపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. వైసీపీకి ఓటు వేయలేదన్న కారణంతోనే తమపై దాడి జరిగిందని బాధితులు చెబుతున్నారు. బాధితులు చెప్పిన విషయాన్నే మీడియా కూడా ప్రచురించింది. ఈ ఘటనపై విశాఖ ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు కూడా మీడియా సమావేశం నిర్వహించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ పోలీసులు మాత్రం వైసీపీ నేతలతో కలిసి దాడి ఘటనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు.

**చర్యలు తీసుకోవాలి**

బాధితుల గళం వినిపించిన ఈనాడు, ఆంధ్రజ్యోతి సిబ్బందితో పాటు బీజేపీ నేత విష్ణుకుమార్ రాజుపైనా కేసులు నమోదు చేశారు. దాడి ఘటనను మీడియా ద్వారా రిపోర్ట్ చేయడమే నేరమన్నట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రసారం చేయడం తప్పెలా అవుతుంది? ప్రాథమిక హక్కులను కాలరాస్తూ మీడియాపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకునేలా ఎన్నికల సంఘం ఆదేశాలు ఇవ్వాలి. విశాఖలో ఎన్నికల అనంతరం హింసను అదుపుచేయడంలో విఫలమైన పోలీసు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. అలాగే అక్రమ కేసులతో మీడియా గళాన్ని నొక్కే ప్రయత్నం చేసిన పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని లేఖలో అచ్చెన్నాయుడు కోరారు. లేఖ ప్రతులను కేంద్ర ఎన్నికల సంఘానికి, డీజీపీకి కూడా పంపించారు.

# పల్నాడులో దాడులు వైసీపీ పాపమే

- ❑ చంద్రబాబుపై, టీడీపీపై తప్పుడు ఆరోపణలు
- ❑ తప్పుచేసి, ఎదుటివారిపై నెట్టడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య
- ❑ జూన్ 4 తర్వాత వైసీపీ నేతలందరూ రాష్ట్రం విడిచి పరారే
- ❑ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల విమర్శలు



అమరావతి(చైతన్యరథం): తప్పుడు పనులు చేసి, వాటిని ప్రత్యర్థులకు అంటకట్టడం వైసీపీ నేతలకు అలవాటేనని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు. ఎన్నికల సంఘం.. అధికారులను మార్చిన చోటే అల్లర్లు జరిగాయని వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడును వైసీపీ నేతలు వల్లకాడు చేశారు. కొంతమంది పోలీసు అధికారులతో వైసీపీ నేతలు కుమ్మక్కై టీడీపీ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు చేసి విధ్వంసం సృష్టించారు. అరాచకాలకు పాల్పడి, హింసకు కారణమైన వైసీపీ నేతలే ఇప్పుడు సిగ్గు లేకుండా చంద్రబాబుపైనా, తెలుగుదేశం పార్టీపైనా అభాండాలు మోపుతున్నారు. ఎవరు ఎవరిపై దాడి చేశారో వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. ఏం జరిగిందో, ఎవరు దాడులకు పాల్పడ్డారో స్థానిక ప్రజలు వివరంగానే చెబుతున్నారు. రాష్ట్రంలో ఐదేళ్ల నుంచి వైసీపీ రౌడీలు, గూండాలు చెలరేగిపోతున్నారు. ఇప్పుడు అధికారం కోల్పోతున్నామన్న అక్కసుతో దాడులతో చెలరేగిపోయారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారు. అయినా ప్రజలు వైసీపీని, జగనాసురుడిని ఓడించాలనే కసితో అర్ధరాత్రి వరకు క్యూలో వేచిఉండి ఓటు వేశారు. ఓటమిని గ్రహించిన వైసీపీ నేతలు సాకులు చెప్పుకుంటూ ప్రతిపక్షాలు, పోలీసు అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఎల్లకాలం అబద్ధాలు, తప్పుడు ఆరోపణలతో ప్రజలను మోసం చేయలేరు అనే సంగతిని గ్రహించి ఇకనైనా వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకోవాలి. ఓటమి తథ్యమని వైసీపీ నేతలకు అర్థమయ్యే ఒక్కొక్కరు ఒక్కో దేశానికి పారిపోతున్నారు. జూన్ 4 తర్వాత మిగిలిన వైసీపీ నేతలు కూడా రాష్ట్రం విడిచి పారిపోవడం ఖాయమని ధూళిపాళ్ల అన్నారు.

# రెడ్‌జోన్‌లో నిబంధనలు కఠినం

### ఎన్టీఆర్ జిల్లా అంతటా144 సెక్షన్, పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలు: సీపీ

అమరావతి (చైతన్యరథం): స్ట్రాంగ్ రూంలకు రెండు కిలోమీటర్ల దూరం వరకూ రెడ్ జోన్ పరిధిగా గుర్తిస్తామని, రెడ్‌జోన్‌లో డ్రోన్‌లు ఎగురవేసినా, నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని విజయవాడ పోలీస్ కమిషనర్ పీహెచ్‌డి రామకృష్ణ హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా మొత్తం 144 సెక్షన్, పోలీసు యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉందన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పెట్రోలు బంకుల్లో లూజ్ పెట్రోల్ అమ్మకాలపై నిషేధం విధించామన్నారు. బాణాసంచా తయారీదారులకు, షాపులకు నోటీసులు ఇస్తున్నామని తెలిపారు. స్ట్రాంగ్ రూం వద్ద సీఆర్పీఎఫ్ బలగాలు, సివిల్ పోలీసులు, ఏపీఎస్పీతో మూడంచెల సెక్యూరిటీ ఉందని సీపీ చెప్పారు. కౌంటింగ్ రోజు సెంటర్‌కు వంద మీటర్ల దూరంలో పార్కింగ్ ఉంటుందని.. ఫేషియల్ రికగ్నేషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ ఇచ్చిన పాసులు ఉన్న వారికే స్ట్రాంగ్ రూంలకు వెళ్ళే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. డైనమిక్ చెక్ పోస్టులు కూడా ఏర్పాటు చేశామన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వ్యాపింపచేస్తే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. ఫైర్, సెక్యూరిటీకి సంబంధించి పూర్తి ఏర్పాటు చేశామని.. కొందరిని బైండోవర్ చేశామని తెలిపారు. కౌంటింగ్ ప్రశాంతంగా జరిపేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని రామకృష్ణ పేర్కొన్నారు.

# టీడీపీ ముసుగులో సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు

- పార్టీ కండువాతో టీడీపీ మనిషిలా నటిస్తూ మన్విత్ కృష్ణారెడ్డి తప్పుడు పోస్టులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీలను దూషిస్తూ టీడీపీని బద్నాం చేసే కుట్ర
- వర్గ వైషమ్యాలు సృష్టించేందుకు జగన్ రెడ్డి చిల్లర రాజకీయాలు
- కఠిన చర్యలు తీసుకోవాలని సీఐడీ చీఫ్‌కు వర్ల రామయ్య ఫిర్యాదు



అమరావతి(చైతన్యరథం): టీడీపీ కండువా కప్పుకొని, పార్టీ మనిషిలా నటిస్తూ కులాల మధ్య వైషమ్యాలు సృష్టించేలా సోషల్ మీడియాలో తమ పార్టీ పెట్టినట్లుగా పోస్టులు పెడుతున్న వైసీపీ నాయకుడు మన్విత్ కృష్ణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐడీ డీజీకి టీడీపీ ఫిర్యాదు చేసింది. సోమవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య నేతృత్వంలోని బృందం మంగళగిరిలోని ఏపీ సీఐడీ కార్యాలయంలో చీఫ్ సంజయ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ ఓడిపోతున్నామని తెలిసే సోషల్ మీడియాలో టీడీపీపై వైసీపీ నేతలు తప్పుడు పోస్టులు పెట్టిస్తున్నారని విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో టీడీపీతో ఎలాంటి సంబంధం లేని రామాల మన్విత్ కృష్ణారెడ్డి అనే వైసీపీ నాయకుడు మా పార్టీ కండువా కప్పుకొని, మా పార్టీ మనిషిలా నటిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీలను దూషిస్తూ వర్గ వైషమ్యాలు సృష్టిస్తున్నాడు. అతడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి. ఇటువంటి వ్యక్తులను నడిపిస్తున్న, ప్రోత్సహిస్తున్న వారిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఐదేళ్లు ఇటువంటి వ్యక్తులను పెట్టుకొని, వైసీపీ నేతలు నీచ రాజకీయాలు చేశారు. ఇక వైసీపీ పని అయిపోయింది. లండన్ నుండి జగన్ రెడ్డి తిరిగొస్తాడో లేదోనని సందేహం ఉంది. తిరిగి రాష్ట్రానికి వస్తాడో లేక నీరవ్ మోదీ, విజయ్ మాల్యాలా అక్కడే ఉండిపోతాడోననే అనుమానం వస్తోంది. జగన్ రెడ్డి తప్పకుండా తిరిగి రాష్ట్రానికి రావాలి. వచ్చి ప్రతిపక్షంలో కూర్చొని తెలుగుదేశం ప్రభుత్వ వైభవాన్ని చూడాలని వర్ల రామయ్య అన్నారు. సీఐడి డీజీని కలిసిన వారిలో వర్ల రామయ్యతో పాటు తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబు, గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్, హెచ్ఆర్డీ మెంబర్ ఎస్సీ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఐడీ ఆఫీసు నిర్మానుష్యం

అమరావతి, చైతన్యరథం: ఈ ఎన్నికల్లో ఓటమి తథ్యమని తెలిసీ..మేమే గెలుస్తున్నామంటూ జగన్ శిబిరం బింకం ప్రదర్శిస్తోంది. వాస్తవాలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. పోలింగ్ జరిగిన మే 13నే సజ్జల భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో నడిచిన వైసీపీ సోషల్ మీడియా విభాగం దుకాణం మూసేసింది. మరుసటి రోజునే అధికార పార్టీకి వ్యూహాలు అందించిన ఐ ప్యాక్ ప్యాక్ చేసుకొని వెళ్లిపోయింది. ఈ పరిణామాలకు సంబంధించి మీడియాలో వ్యతిరేక వార్తలు రావడంతో హడావిడిగా కొంతమంది ఐ ప్యాక్ టీమ్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కళావిహీన వదనంతో పోయిన ఎన్నికల్లో గెలుచుకున్న 151 సీట్ల కంటే ఈ ఎన్నికల్లో అదనంగా గెలుస్తామని వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. అయితే వైనాట్ 175 మాట మరిచి ఈ వ్యాఖ్యల్లోని డొల్లతనాన్ని ఆయనే వెల్లడించుకున్నారు. కౌంటింగ్ తేదీ దగ్గరపడే కొద్దీ జగన్ ప్రభుత్వ ఉన్నతాధికారులు తెదేపా అగ్రనాయకులతో సంపర్కం పెట్టుకునే ప్రయత్నాలు చేస్తూ జూన్ 4న వెల్లడి కానున్న ఫలితాలకు సంకేతాలను అందిస్తున్నారు.

దీనికి కొనసాగింపుగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో హాజరీ పలచబడుతోంది. ఎన్నికల వరకు ఎంతో హడావిడి చేసి పలు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అడ్డగోలుగా కేసులు బుక్ చేసిన సీఐడీ ప్రధాన కార్యాలయం సోమవారం నాడు నిర్మానుష్యమయ్యింది. సోషల్ మీడియాలో వైసీపీ మూకల దుష్ప్రచారానికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడానికి తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఇతర నాయకులు సీఐడీ కార్యాలయానికి వెళ్లగా ఒక్క అధికారి కూడా ఆఫీసులో లేరు. ఈ సంగతిని వర్ల రామయ్య డీజీపీ హరీష్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. ఇది జరిగిన కొద్ది సేపటికి డీఐజీ(లా అండ్ ఆర్డర్), సీఐడీ ఎస్పీల నుండి రామయ్యకు ఫోన్లు వచ్చాయి. మేము కొద్ది సేపటిలో సీఐడీ ఆఫీసుకు వస్తున్నాము, మీ ఫిర్యాదును తీసుకుంటాం...దయచేసి వేచి ఉండండి అని అభ్యర్థించారు.

దీంతో...వైసీపీ సోషల్ మీడియా, ఐ ప్యాక్‌లు మాత్రమే కాకుండా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కనుసన్నల్లో దశాబ్దాలు దేవటిన ప్రధాన కార్యాలయాలు కూడా ప్యాకప్ చేస్తున్నాయి. దీని అర్థమేమిటో యూరప్‌లో విశ్రాంతి తీసుకుంటున్న జగన్‌రెడ్డి తెలుసుకోవాలి.

తెలుగుదేశం పార్టీ ముసుగులో తెదేపాకు వ్యతిరేకంగా కువైట్ కేంద్రంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న రేమాల మన్విత్ కృష్ణారెడ్డిపై ఫిర్యాదు చేయడానికి వర్ల రామయ్య బృందం సీఐడీ కార్యాలయానికి వెళితే అక్కడ ఎదురైన పరిస్థితి ఇది.

# హింసకు పూర్తిబాధ్యత సీఎస్‌దే

- అధికారుల తప్పులకు పోస్టల్ బ్యాలెట్లు ఇన్‌వాలిడ్ కాకుండా చూడాలి
- విశాఖలో బాధితులకు అండగా నిలిచిన విష్ణుకుమార్ రాజు, మీడియాపై అక్రమ కేసులు
- ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై అభూత కల్పనలతో సాక్షి మీడియా విషప్రచారం
- చర్యలు తీసుకోవాలని సీఈఓను కోరిన టీడీపీ నేతలు



అమరావతి(చైతన్యరథం): పోలింగ్ రోజు, తరువాత రాష్ట్రంలో జరిగిన హింసకు చీఫ్ సెక్రటరీ(సీఎస్) జవహర్ రెడ్డిదే బాధ్యత అని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్‌కుమార్ మీనాకు టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో అధికారుల పరంగా జరిగిన తప్పిదాలకు ఓట్లు ఇన్‌వాలిడ్ కాకుండా చూడాలని, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై సాక్షి మీడియా చేస్తున్న తప్పుడు ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నేతృత్వంలోని టీడీపీ బృందం సోమవారం సీఈఓను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడారు

### సీఎస్‌దే బాధ్యత: దేవినేని

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో ఎన్నో అవాంతరాలు జరిగాయి. ఎంతమంది ఫారం-12 కోసం దరఖాస్తు చేసుకున్నారు, ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారో వివరాలు తెలపాలని సీఈఓని కోరాం. గజిటెడ్ అధికారి సంతకం, స్టాంప్ లేకపోయినా ఓటు వేస్తే అది ఉద్యోగి తప్పు కాదు. ఎన్నికల అధికారి తప్పు. కొన్ని చోట్ల కావాలనే ఎన్నికల అధికారులు ఈ తప్పులు చేసి ఓటు ఇన్‌వాలిడ్ అయ్యేలా చేశారు. అధికారులు చేసిన తప్పుకు ఓటు ఇన్‌వాలిడ్ కాకూడదని సీఈఓని కోరాం. పోస్టల బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరాం. కౌంటింగ్‌కు ఎన్ని టేబుల్స్ వేస్తున్నారు, ఎంతమంది ఏజెంట్లను పెట్టుకోవాలో చెప్పాలని కోరాం. మంగళవారం కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించి దీనిపై పూర్తి మార్గదర్శకాలు జారీచేస్తామని సీఈఓ తెలిపారు.

విశాఖలో వైసీపీకి ఓటు వేయలేదనే కక్షతో ఒక కుటుంబంపై వైసీపీ మూకలు దారుణంగా దాడి చేశారు. ఆ కుటుంబానికి అండగా నిలబడేందుకు బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు ప్రెస్‌మీట్ పెట్టాడని విశాఖ డీసీపీ సత్తిబాబు, కంచరపాలెం పోలీసు అధికారులు కలిసి ఎఫ్ఐఆర్‌లో ఏ3గా విష్ణుకుమార్ రాజు పేరును నమోదు చేశారు. మీడియా గొంతు నొక్కడానికి ఏ1గా ఈటీవీ, ఏ2 గా ఏబిఎన్ లపై కేసు నమోదు చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు ఇలా వ్యవహరిస్తుంటే ఎలా? పల్నాడు అల్లర్లలో పోలీసులు నిజాయితీగా దాడికి పాల్పడినవారి పేర్లు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసి ఉంటే సిట్ ఏర్పడాల్సిన అవసరం ఉండేది కాదు. పల్నాడులో పోలీసు సిబ్బందికి బందోబస్తు విధులు వేసిందెవరు? సీఎస్ జవహర్ రెడ్డి, సీఎంఓ అధికారి ధనుంజయ్ రెడ్డి, ఏసీబీ డీజీ రాజేంద్రనాథ్ రెడ్డి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఐపీఎస్ అధికారి రఘురామిరెడ్డి కుట్రపూరితంగా వ్యవహరించి, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో తగిన బందోబస్తు లేకుండా చేశారు. హింసాత్మక ఘటనలన్నింటికీ సీఎస్ జవహర్ రెడ్డే బాధ్యత వహించాలి. మీడియా మీద పెట్టిన తప్పుడు కేసులను కూడా ఎత్తివేయాలి. నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలుపై విష ప్రచారం చేస్తున్న సాక్షి మీడియాపై కూడా చర్యలు తీసుకోవాలని దేవినేని డిమాండ్ చేశారు.

### సాక్షి విషప్రచారం: శ్రీకృష్ణదేవరాయలు

పోలింగ్ రోజు నుండి పల్నాడు జిల్లాలో జరుగుతున్న హింస, సాక్షి మీడియా చేస్తున్న విష ప్రచారం, తప్పుడు వార్తలపై విచారణ జరిపించాలని సీఈఓకి ఫిర్యాదు చేశామని నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు కల్పించి చెప్పడం సాక్షి మీడియాకు అలవాటు. పల్నాడు ఎస్పీగా చేసిన బిందుమాధవ్‌కు మా కుటుంబానికి చుట్టరికం ఉన్నట్లు కల్పిత కథనాలతో నీలి మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. నా నుంచి ఏ సమాచారం కావాలన్నా విచారణకు నేను పూర్తిగా సహకరిస్తాను. అవసరమైతే నాది, నా సన్నిహితుల కాల్ డేటా ఇచ్చేందుకు కూడా నేను సిద్ధంగా ఉన్నాను. కానీ నిజాలు నిగ్గు తేల్చాలంటే నాతో పాటు ఎవరైతే ఎన్నికల్లో పోటీ చేశారో వారి కాల్ డేటా కూడా తీసుకోవాలి. కులం, మతం, కుటుంబం రంగులు పూసి ఎన్నో కుటుంబాలను మానసికంగా బాధకు గురిచేస్తున్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద సెక్యూరిటీపై కూడా నీలిమీడియా విష ప్రచారం చేస్తోంది. ఏ బూత్ వద్ద ఎంత సెక్యూరిటీ పెట్టారో ప్రజలకు తెలియపరచాలని సీఈఓను కోరాం. పోలింగ్ రోజున మాకు పోలీసులు సహకరించారని వైసీపీ చేసిన ఆరోపణలపై కూడా ఫిర్యాదు చేశాం. పల్నాడు ప్రజలు మార్పు కోరుకున్నారు, కూటమి నేతలను గెలిపించుకోవాలని నిర్ణయించుకున్నారు కాబట్టే బ్రహ్మాండంగా 86% పోలింగ్ నమోదైంది. వైసీపీ నేతలు ఎన్ని దాడులు, అరాచకాలు, దౌర్జన్యాలు చేసినా జనం బెదరకుండా ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలీసులు మాకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదు. పల్నాడులో మొదటిసారి నా కాన్వాయ్ పైనే
s o ª@²a Qß^ˆa EàG7?7 H¸ §v G9¡@rV£u \Ð·
చేస్తున్న ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయి. ఇలా వైసీపీ చేస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలు ప్రజలకు తెలియజేయాలని సీఈఓను కోరాం. పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో అధికారుల తప్పిదాల ఉంటే ఓట్లను ఇన్‌వాలిడ్ చేయవద్దని విజ్ఞప్తి చేశాం. అధికారుల తప్పిదాల వలన ఓటర్లు బలికాకూడదని వివరించామని శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. సీఈఓను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారునాయక్, తదితరులు ఉన్నారు.

# పల్నాడులో నిప్పుపెట్టి తప్పుడురాతలా?

## - వాస్తవాల నిర్ధారణకు వైసీపీకి నరసరావుపేట ఎంపీ ఛాలెంజ్

- ❑ అందరి కాల్‌డేటాను సిట్ పరిశీలించాలి
- ❑ తప్పు చేస్తే నాపైనా కేసు పెట్టండి
- ❑ పల్నాడు హింసపై వైసీపీ నేతలు, సాక్షి మీడియా తప్పుడు ప్రచారం
- ❑ ఎస్పీకి, మా కుటుంబానికి ఎట్టి సంబంధం లేదు
- ❑ కులం, వర్గం పేరుతో తప్పుడురాతలు
- ❑ పరువునష్టం దావా వేస్తానన్న శ్రీకృష్ణదేవరాయలు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అరాచకాలను సృష్టించిన వైసీపీ నేతలు దాన్ని టీడీపీ నేతలపై రుద్దేందుకు యత్నిస్తూ.. అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని.. కులం రంగు పులిమి, అధికారులతో లేని సంబంధాలను అంటగట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని నరసరావుపేట ఎంపీ, టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు మండిపడ్డారు. ఈ అవాస్తవాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని కోరారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం శ్రీకృష్ణ దేవరాయలు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక ఘటనలపై సిట్ అధికారులు ముమ్మరంగా విచారణ జరుపుతున్నారన్నారు. సిట్ అధికారులకు మావైపు నుండి అన్ని ఆధారాలు పంపిచాం. ఎన్నికలు అయ్యాక వైసీపీ అసత్య ప్రచారానికి తెరలేపింది. పల్నాడులో జరిగిన ఘటనలను మాపై రుద్దేందుకు కుట్ర చేస్తున్నారు. జిల్లా ఎస్పీ బింధుమాధవ్ మా కుటుంబానికి పరిచయం ఉన్నట్లు సాక్షిలో అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. అసలు మేము ఎస్పీని కలిసింది కూడా లేదు. అయినా అసత్యాలను ప్రచారం చేస్తూ తప్పుడు రాతలతో జనాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి నిరాధార ఆరోపణలను క్షుణ్ణంగా పరిశీలించాలని సిట్‌ను కోరుతున్నాం. నాతో సహా, అందరి కాల్‌డేటాను బయట పెట్టి నిజాలేమిటో ప్రజలకు తెలపాలని కోరుతున్నాం. ఎస్పీ ఫ్యామిలీకి, మా కుటుంబానికి పరిచయం ఉన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని శ్రీకృష్ణదేవరాయలు తప్పుబట్టారు

### సాక్షిలో దుష్ప్రచారం

దీనిపై సిట్‌కు నేను లేఖ రాస్తున్నా. నేను, మా కుటుంబం.. ఎస్పీని, ఆయన కుటుంబాన్ని కలిసినట్లు ఏమైనా రుజువులు ఉంటే బయట పెట్టాలి. టీడీపీ చెప్పినట్లుగా పోలీసులు నడుచుకోవటంతోనే పల్నాడులో హింస జరిగినట్లు సాక్షి పత్రికలో ప్రచారం చేస్తున్నారు. అది అవాస్తవం. సమస్యాత్మక బూత్‌ల్లో బందోబస్తును పెంచి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, వైసీపీ నేతలు కోరిన బూత్‌ల్లో కూడా బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేయాలని కోరాం. దాదాపు 300 సమస్యాత్మక బూత్‌ల్లో భద్రతా ఏర్పాట్లపై ఫిర్యాదు చేశాం. దీనిపై కూడా అసత్య ప్రచారం చేస్తున్నారు. టీడీపీకి అనుకూలంగా ఉన్న బూత్ లలో తక్కువ మంది పోలీసులను పెట్టి వైసీపీకి అనుకూలంగా ఉన్న బూత్‌లలో ఎక్కువ మంది పోలీసులను పెట్టారని నిరాధారమైన విమర్శలు చేస్తున్నారని శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.

### కులం రంగు సిగ్గుచేటు

బందోబస్తుకు సంబంధించిన సమాచారం మొత్తం ప్రజలకు అందుబాటులో ఉంచాలి. టీడీపీకి అనుకూలంగా ఉన్న బూత్‌ల వద్ద తక్కువ మంది పోలీసులను పెట్టారని వైసీపీ నేతలు చేస్తున్న అవాస్తవాలను సిట్ ఖండించాలి. పోలింగ్ అంతా టీడీపీ కనుసన్నల్లో జరిగిందని వైసీపీ చేస్తున్న ఆరోపణలపై కూడా సిట్ విచారణ చేపట్టాలి. నా ఫోన్ లోని కాల్ డేటా ఇవ్వడానికి నేను సిద్దంగా ఉన్నాను. నేను కానీ, నాతో ఉన్న వారు కానీ ఏ అధికారికైనా ఫోన్లు చేసి ప్రలోభ పెట్టినట్లయితే కాల్ డేటాను బయటపెట్టవచ్చు. ఎంపీగా ఉండి అంతా నేనే చేశానని ప్రచారం చేయడం, దానికి మళ్లీ కులం రంగు పులిమి విమర్శలు చేయడం సిగ్గుచేటు. ఒక కులానికి, ఒక వర్గానికి నన్ను పరిమితం చేయాలని వైసీపీ ప్రయత్నిస్తోంది. ఇది అసాధ్యం.. నేను ప్రజల మనిషిని.. ప్రజల్లోనే ఉంటానని శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు.

### వాస్తవాలు బయటపెట్టాలి

నా పైనే దాడి చేశారు. నా వాహనాలను ధ్వంసం చేశారు. సిట్ పూర్తిగా విచారణ చేపట్టాలి. నాతో సహా అందరి కాల్ డేటా తీసుకోవాలి. దాన్ని విశ్లేషిస్తే వాస్తవాలు వెల్లడవుతాయి. నా వైపు నుండి తప్పు ఉంది అని భావిస్తే నా పేరును కూడా ఛార్జ్‌షీట్‌లో పేర్కొనవచ్చు. పోలీసు అధికారులను ప్రలోభాలకు గురిచేశామని వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారంపై నిజాలు బయటపెట్టాలి. పల్నాడు ప్రజలు ఇది గమనించాలి. పమిడిపాడు, కేపీపురం, రెంటాలలో ఏమి జరిగిందో ప్రజలందరికీ తెలుసు. దీనిపై ఎలక్షన్ కమిషన్‌కు, సిట్ అధిపతికి ఫిర్యాదు చేసి, వాస్తవాలను బయట పెట్టాలని కోరతాం. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలకు డిమాండ్ చేస్తాం. అవసరమైతే పరువు నష్టం దావా వేస్తామని శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.

# బాధితుల గోడు వినిపిస్తే మీడియాపై కేసులా?

## - పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించారని మండిపడ్డ దేవినేని

- లండన్‌లో ఉన్న జగన్‌రెడ్డి సంతోషం కోసం స్వామిభక్తి చూపిస్తున్న సీఎస్
- ముఖ్యమంత్రి, సజ్జల చెప్పినట్లుగా నడుచుకుంటున్న సీఎస్
- విశాఖలో మహిళలపై జరిగిన దాడి అన్ని మీడియాల్లో వచ్చింది
- కుట్రపూరితంగా ఈటీవీ, ఏబీఎన్‌పై కేసులు
- అడ్డగోలు ఎఫ్ఐఆర్‌లపై సిట్ దృష్టి పెట్టాలి, వెంటనే డీజీపీ స్పందించాలి



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల అనంతరం జరిగిన హింసలో బాధితుల గోడు తెలియచెప్పిన మీడియాపై తప్పుడు కేసులు పెట్టేంతగా రాష్ట్ర ప్రభుత్వం దిగజారిందని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్‌నుండి సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, సీఎంఓ అధికారి ధనుంజయ్ రెడ్డిలు ఇచ్చే డైరెక్షన్‌లో చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి పనిచేస్తుంటే.. ఆయన ఆదేశాలకనుగుణంగా యంత్రాంగం నడుస్తోందని.. అందుకే రాష్ట్రంలో ఎన్నికల తరువాత అరాచకం తాండవించిందన్నారు. దాన్ని చూపించిన మీడియాపై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న యంత్రాంగం మీడియా మీద కూడా కేసులు పెట్టేంతగా దిగజారిందన్నారు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి లండన్ వెళ్లిన తరువాత కూడా సీఎస్ స్వామి భక్తి చూపిస్తున్నారు. లండన్‌లో ఉన్న ముఖ్యమంత్రి సంతోషం కోసం కేసులు నమోదు చేస్తున్నారు. విశాఖలో బాధితులు గోడు చెప్పుకుంటే మీడియాలో దాన్ని చూపించారు. ఎన్నికల తరువాత జరిగిన హింస అది. అధికారపార్టీ పంచిన డబ్బులు తీసుకోలేదని, వారికి ఓటు వేయలేదని మహిళలపై వైసీపీ నేతలు దాడి చేశారు. దానిపై డీసీపీ ప్రెస్‌మీట్‌ను కూడా మీడియా చూపించింది. తరువాత బీజేపీ నాయకుడు విష్ణుకుమార్ రాజు ఆ ఘటనపై ప్రెస్‌మీట్ పెడితే దాన్ని లైవ్ చూపించిన ఈటీవీని ఏ1గా, ఏబీఎన్‌ను ఏ2గా, ఏ3గా విష్ణుకుమార్ రాజును పేర్కొంటూ కేసులు పెట్టారు. ఇది మీడియా స్వేచ్ఛపై దాడి చేయడమేనని దేవినేని దుయ్యబట్టారు.

### తాడేపల్లి ప్యాలెస్ నుంచే ఆదేశాలు

అన్యాయాన్ని వివరిస్తే కేసులు పెట్టేంతగా పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మీడియా మీద పెట్టిన సెక్షన్లు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. జగన్‌పై స్వామి భక్తితో విశాఖ కంచర్లపాలెం పోలీస్టేషన్ ఖ్యాతి రాష్ట్రం దాటి దేశమంతటా వ్యాపించింది. అక్కడి డీసీపీ సత్తిబాబు అత్యుత్సాహంతో వ్యవహరిస్తున్నాడు. అడ్డగోలుగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తక్షణం దృష్టి పెట్టాలి. ఎలక్షన్ కమిషన్ కూడా స్పందించాలి. డీజీపీ దీనిపై వివరణ ఇవ్వాలి. దీనికి సీఎస్ బాధ్యత తీసుకోవాలి. రాష్ట్ర పోలీసు యంత్రాంగంలో డీజీపీ మాట చెల్లుతున్నట్లు కనిపించలేదు. ఇక్కడ నుండి రిలీవ్ అయిన అధికారులు రాజేంద్రనాథ్‌రెడ్డి, సీతారామాంజనేయులు, రఘురామిరెడ్డి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని మంత్రాంగం మొత్తం నడిపిస్తున్నట్లుగా ఉందని దేవినేని విమర్శించారు.

### వైసీపీ నేతల కుట్రే

మాచర్ల, నరసరావుపేట, తాడిపత్రి, తిరుపతి ప్రాంతాల్లో ఎన్నికల తరువాత, ఎన్నికల ముందు జరిగిన హింస.. ఒక పథకం ప్రకారం వైసీపీ నేతలు చేసిన కుట్రే. ఎక్కడైతే అధికారులను ఈసీ మార్చిందో అక్కడ కావాలనే రక్తపాతాన్ని సృష్టించారు. ఇది ముమ్మాటికి జగన్‌రెడ్డి కుట్ర. గృహనిర్బంధం నుండి పరారైన వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి, అతని సోదరుడిని అరెస్ట్ చేయాలి. తాడిపత్రి, తిరుపతిలో రక్తపాతానికి కారణమైన వారందరిమీదా కేసులు పెట్టాలి. వైసీపీ కుతంత్రాలను పారదర్శకంగా ఈటీవీ, ఈనాడు, ఆంధ్రజ్యోతి జనాలకు ముందుకు తీసుకువచ్చాయి. విశాఖలో మహిళలపై జరిగిన దాడి కళ్లకు కట్టినట్లు చూపిస్తే... బాధ్యతగల ప్రజా ప్రతినిధి దానిపై ప్రెస్‌మీట్ పెడితే కేసులు పెట్టి ప్రతికా స్వేచ్ఛను కట్టడి చేయాలని చూడటం దారుణం. ముఖ్యమంత్రి, సజ్జల చెప్పినట్లుగానే సీఎస్ నడుస్తున్నారు. ఈసీ ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా సీఎస్ తీరు మారలేదు. అధికార వైసీపీకి మేలు చేసేందుకు ఎంతకైనా దిగజారుతున్నారు. పింఛన్లు ఇళ్లవద్దనే ఇవ్వాలని, సచివాలయాల్లో ఇస్తే వృద్ధులు ఇబ్బంది పడతారని టీడీపీ చెప్పినా పట్టించుకోకుండా సచివాలయాల చుట్టూ, బ్యాంకుల చుట్టూ పింఛన్ దారులను తిప్పి ఇబ్బంది పెట్టారు. నేడు మీడియాపై కేసులు పెట్టే విధంగా సీఎస్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పనిచేస్తోంది. దీన్ని కట్టడి చేయాలని ఈసీని కోరుతాం. సిట్ కూడా పారదర్శకంగా పనిచేయాలని దేవినేని అన్నారు.

### సస్పెండ్ చేయాలి

అధికార పక్షంతో అంటకాగడంతో నేడు కొంత మంది పోలీసులు అధికారులను.. వారిస్థాయిలోని అధికారులే వచ్చి విచారిస్తుంటే తలలు దించుకునే పరిస్థితి వచ్చింది. బాధితుల గొంతు వినిపించడం నేరమా? మీడియా ప్రశ్నలకు మీ దగ్గర సమాధానాలు ఉన్నాయా? వీటన్నింటిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాం. డీసీపీ సత్తిబాబు కుట్రపూరితంగా మీడియాపై విశాఖ కంచర్లపాలెం పోలీస్ స్టేషన్లో పెట్టిన కేసులపై విశాఖ సీపీ వివరణ ఇవ్వాలి. విశాఖ జరిగిన చాలా సంఘటనలను ఈటీవీ, ఏబీఎన్‌లు చూపించాయి. ఆ రోజు లేని కేసులు ఇప్పుడు మాత్రమే ఎందుకు వచ్చాయి. ఇలాంటి పోలీసులు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరతాం. సిట్ దృష్టికి కూడా తీసుకెళ్తాం. హింసకు సంబంధించి టీడీపీ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. పోలీసులు అడిగితే మా కాల్‌డేటా బయట పెడతామని టీడీపీ నేతలు మీడియా ముందుకు వచ్చి ధైర్యంగా చెబుతున్నారు. వైసీపీ నేతలకు ఆ ధైర్యం ఉందా. తప్పు చేసిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని దేవినేని డిమాండ్ చేశారు.

# టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుపై దాడి అమానుషం

**- రంగన్నగూడెంలో ఆళ్ళను పరామర్శించిన జనసేన నేత ఆకుల వెంకట నాంచారయ్య**



గన్నవరం (చైతన్యరథం): ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు ఆస్కారం లేదని కొత్త మలవల్లి గ్రామంలో టీడీపీ రాష్ట్ర నేత ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావుపై వైసీపీ శ్రేణుల దాడి బాపులపాడు మండల చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోతుందని మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం జనసేన నేత ఆకుల వెంకట నాంచారయ్య అన్నారు. ఇటీవల పోలింగ్ సందర్భంగా కొత్తమల్లవల్లి గ్రామంలో పోలింగ్ సరళిని పరిశీలించడానికి వెళ్లిన రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుపై వైసీపీ శ్రేణులు దాడి చేసిన నేపథ్యంలో మచిలీపట్నం పార్లమెంట్ ఎన్డీయే కూటమి జనసేన అభ్యర్థి సూచనల మేరకు మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ జనసేన నేత ఆకుల వెంకట నాంచారయ్య నేతృత్వంలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బండ్రెడ్డి రవి, గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు రత్నం నాగేశ్వరరావు, పొదిలి దుర్గారావు తదితరులు ఆళ్ళను కలిసి పరామర్శించారు. దాడి ఘటన గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల వెంకట నాంచారయ్య మాట్లాడుతూ... ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో యార్లగడ్డ వెంకట్రావుతో పాటు అత్యధిక స్థానాల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు గెలవబోతున్నారని, అలాగే పార్లమెంటుకు మచిలీపట్నం నుండి వల్లభనేని బాలసౌరితో పాటుగా 20పైగా పార్లమెంట్ స్థానాలు ఎన్డీయే కూటమి గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్తమల్లిపల్లితో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలు సహృద్భావంతో, శాంతియుత వాతావరణంలో నివశించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# సీఎస్ జవహర్‌రెడ్డిని తప్పించాలి

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్**



అమరావతి (చైతన్యరథం): ఏపీ సీఎస్ జవహర్ రెడ్డిని వెంటనే బదిలీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలకు జవహర్ రెడ్డి సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. పల్నాడు, తిరుపతి, తాడిపత్రి, చంద్రగిరి తదితర ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనలపై పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఈసీని కోరారు. మాచర్లలో బీభత్సం సృష్టించిన పిన్నెల్లి సోదరులను వెంటనే అరెస్టు చేయడంతో పాటు... ఘటనకు పాల్పడిన వైసీపీ మూకలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్ష నేతలపై దాడులకు పాల్పడ్డారని అన్నారు.

వైసీపీ నేతలకు రాష్ట్రంలోని పోలీసులు కొమ్ముకాస్తున్నారని, పోలీసుల వైఫల్యం వల్లనే ఎన్నికల అనంతరం హింస చోటుచేసుకుందన్నారు. జూన్ 4 జరిగే ఎన్నికల కౌటింగ్ లో ఎన్డీయే కూటమి 150 స్థానాల్లో అఖండ మెజారిటీ సాధిస్తుందని పాతర్ల రమేష్ ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ భక్త అధికారులపై చర్యలు తీసుకుంటామని పాతర్ల రమేష్ హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**- ప్రమాదంలో ఒకేరోజు ముగ్గురు ఆడబిడ్డలను కోల్పోయిన**

**- కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నేతలు**



శ్రీకాకుళం (చైతన్యరథం): ప్రమాదవశాత్తు పంట కాలువలో పడి ఒకేసారి ముగ్గురు ఆడబిడ్డలు మృతి చెందడం బాధాకరమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు విచారం వ్యక్తం చేశారు. వడమాలపేట మండలం, ఎస్‌బిఆర్‌పురానికి చెందిన డాక్టర్ బాబుకు ముగ్గురు కుమార్తెలు ఇటీవల జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నేతలతో కలిసి పోతుగుంట విజయ్ బాబు సోమవారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆడబిడ్డలను కోల్పోవడం బాధాకరమని, డాక్టర్ బాబుకు తాము అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

మరికొద్దిరోజుల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని వచ్చిన వెంటనే డాక్టర్ బాబు కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు పరమేశ్వరరావు, ఎంపిటీసీ శ్రీజ, బాలాజీనాయుడు, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఇ.రవినాయుడు, టీడీపీ ఎస్సీసెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ధనపాల్, నాయకులు జలకం నవీన్, అప్పయ్య, నరసింహరాజు, పోతుగుంట రమేష్, మణికంఠ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల నడక మార్గంలో చిరుతల సంచారం

**- భయాందోళనలో భక్తులు**



తిరుపతి (చైతన్యరథం) : తిరుమల శ్రీవారి భక్తులను చిరుతలు కలవరానికి గురి చేస్తున్నాయి. ఇటీవల తిరుమలలో చిరుత సంచరించిన విషయం తెలిసిందే. తాజాగా అలిపిరి నడకదారిలోని ఆఖరిమెట్ల వద్ద రెండు చిరుతలు భక్తులకు కనిపించాయి. వాటిని చూసిన వారంతా కేకలు వేయడంతో అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయాయి. విషయం తెలుసుకున్న టీటీడీ విజిలెన్స్ సిబ్బంది ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నారు. చిరుతల జాడను గుర్తించేందుకు ఫారెస్ట్ సిబ్బంది రంగంలోకి దిగారు. చిరుతల సంచారం నేపథ్యంలో భద్రతా సిబ్బంది భక్తులను గుంపులు గుంపులుగా పంపుతున్నారు.

మరో వైపు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా.. తిరుమల కాలినడక మార్గంలో చిరుత దాడిలో చిన్నారి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన అందరినీ షాక్‌కు గురి చేసింది. ఈ ఘటనతో అప్రమత్తమైన టీటీడీ అధికారులు నడక మార్గంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసి.. పలు చిరుతలను బంధించిన విషయం తెలిసిందే. మళ్లీ ఇటీవల చిరుతల సంచారం పెరుగుతుండడంతో భక్తులు ఆందోళనకు గురవుతున్నారు.

# సకాలంలోనే నైరుతి రుతుపవనాలు

**- ఈ నెల 31నాటికి భారత భూభాగాన్ని తాకనుందని ఐఎండి అంచనా**



అమరావతి (చైతన్యరథం): అంచనాల కంటే ఈసారి నైరుతి రుతుపవనాలు ముందే కేరళ తీరం వైపు దూసుకొస్తున్నాయి. ఈ నెల 31 నాటికి భారత ప్రధాన భూభాగాన్ని కేరళ వద్ద నైరుతి తాకనుందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నా, అంతకంటే ముందే అవి విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ తదుపరి వారం రోజుల్లోనే నైరుతి రుతుపవనాలు ఏపీని తాకే అవకాశాలున్నాయి. నైరుతి రుతుపవనాలు ఈసారి వేగంగా విస్తరిస్తున్నాయి. భారత వాతావరణ విభాగం అంచనాల కంటే ముందుగానే రుతుపవనాల విస్తరణ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రస్తుతం ఇవి అండమాన్ సహా హిందూ మహాసముద్రంలోని వివిధ ప్రాంతాలు, శ్రీలంకలోని కామోరిన్ ప్రాంతాలను చుట్టేశాయని ఐఎమ్‌డి స్పష్టం చేసింది. ఈ నెల 26 నాటికి అయాప్రాంతాలను చేరాల్సి ఉన్నా, ముందుగానే ఇవి అయాప్రాంతాల్లో విస్తరించినట్లు వెల్లడించింది. గత ఏడాది జూన్ 4 నాటికి నైరుతి రుతుపవనాలు కేరళ భూభాగాన్ని తాకే అవకాశముందని ఐఎండీ అంచనా వేసింది. వాస్తవానికి అవి జూన్ 8న కేరళ తీరంలో వర్షాలు కురిపించాయి. గడచిన 25 ఏళ్లలో 2015లో మాత్రమే రుతపవనాలు అంచనాలు తప్పాయని ఐఎండీ స్పష్టం చేసింది. ప్రస్తుతం నైరుతీ రుతుపవనాల ఉత్తరకొన మాల్దీవులకు సమీపంలో ఉందని ఐఎండీ తెలిపింది. ప్రత్యేకించి వాయువ్య భారత్‌లోని వేర్వేరు రాష్ట్రాల్లో నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోముందస్తు రుతుపవన జల్లులు నైరుతి రుతుపవనాల రాకకు ప్రధాన సంకేతమని ఐఎండీ స్పష్టం చేస్తోంది. మే 31 తేదీనాటి కల్లా రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకితే ఆ తదుపరి వారంలోగా ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతాన్ని కూడా రుతుపవనాలు తాకే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. మరోవైపు విదర్భ నుంచి దక్షిణ తమిళనాడు వరకూ రాయలసీమ, కోస్తాంధ్ర, తెలంగాణ మీదుగా విస్తరించిన ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. మరోవైపు హరియాణా, రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల్లో ఉష్ణగాలుల తీవ్రత కొనసాగుతున్నట్లు ఐఎండీ తెలిపింది.

# నీలి మీడియాలో నిత్యం అబద్ధాల ప్రచారం

**- మండిపడ్డ గాజువాక టీడీపీ కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం (చైతన్యరథం): ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే వైసీపీ కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతోందని తెలుగుదేశం పార్టీ కూటమి గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. బర్మా క్యాంప్ బాధితులు తమ బాధను చెబితే తప్పు ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు. కూటమి అభ్యర్థులకు ఓటు వేశారని వైసీపీ నేతలు పలువురిపై దాడులు చేశారని విరుచుకుపడ్డారు. బర్మా క్యాంప్ బాధితులకు అండగా నిలిచిన నేతల మీద, మీడియా ప్రతినిధులపై కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై సిట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీలి మీడియాలో నిత్యం అబద్ధాలు రాస్తున్నారని.. మరి ఆ వార్తలపై పోలీసులు ఏం చర్యలు తీసుకున్నారు? అని నిలదీశారు. పోలీసులు వైసీపీ ముసుగు తీసి..బాధితులకు అండగా నిలవాలని కోరారు. విశాఖపట్నం ఎయిర్ పోర్ట్‌లో టీడీపీ అధినేత చంద్రబాబుపై గతంలో దాడి జరిగితే ఏం చర్యలు తీసుకున్నారు? అని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విశాఖలో అడ్డుకున్నప్పుడు ఎవరికీ నోటీసులు ఇచ్చారు? ఎవరిపై ఏం చర్యలు తీసుకున్నారు? అని నిలదీశారు. తన మీద జగన్ ప్రభుత్వం ఎన్నో తప్పుడు కేసులు పెట్టింది... అయినా కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న తన భార్య లావణ్య దేవిని కక్ష కట్టి సస్పెండ్ చేశారని ఫైర్ అయ్యారు. ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డి విద్యావంతుడు కాదు.. అక్షరాస్యుడని ఆరోపించారు. తన భార్య ఎలాంటి ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేయకపోయినా ఎందుకు సస్పెండ్ చేశారని పల్లా శ్రీనివాసరావు ప్రశ్నించారు.

# భారత్‌లోకి గూగుల్ వాలెట్

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ పిక్సల్ 8ఏ స్మార్ట్ ఫోన్ తో పాటు గూగుల్ వాలెట్ యాప్ ని కూడా లాంచ్ చేసింది. యూజర్లకు అనువైన మరియు అవసరమైన పనుల కోసం గూగుల్ ఈ కొత్త యాప్ ను అందించింది. ఇప్పటికే అనేక సర్వీస్ లను అందిస్తున్న గూగుల్, ఈ కొత్త యాప్ తో మరింత అనువైన మరియు వేగవంతమైన యాక్సెస్ అందించే యాప్ ని కూడా అందచేసింది. అయితే, ఇది కూడా గూగుల్ పే మాదిరిగా పేమెంట్ యాప్ అని అనుకోకండి. గూగుల్ వాలెట్ అనేది యూజర్ పూర్తి ప్రాపర్టీస్ డిజిటల్ గా దాచుకునే స్థలం. ఇప్పటి వరకూ విదేశాలకు పరిమితమైన గూగుల్ వ్యాలెట్ యాప్ ఇప్పుడు భారత్‌లోని ఆండ్రాయిడ్ యూజర్స్‌కి అందుబాటులోకి వచ్చింది.

**గూగుల్ వాలెట్ :**

గూగుల్ వాలెట్ ఇప్పుడు ఇండియాలోని ఆండ్రాయిడ్ యూజర్స్‌కి అందుబాటులోకి వచ్చింది. మిగతా దేశాల్లోని యాప్‌తో పోల్చి చూస్తే భారత్‌లోని యాప్ కాస్త భిన్నంగా ఉంది. ఈ అప్లికేషన్‌లో మూవీ టికెట్స్‌తో పాటు ట్రావెల్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ పాస్‌లు తీసుకునే వెసులుబాటు ఉంది. వీటితో పాటు మరెన్నో ఫీచర్స్‌ని అందులో చేర్చింది గూగుల్. ఇవన్నీ ఇండియన్ యూజర్స్‌కి మాత్రమే స్పెషల్‌గా డిజైన్ చేశారు. గూగుల్ వాలెట్ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం... ఈ వ్యాలెట్ చాలా సెక్యూర్డ్. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే...ఇండియాలోని టాప్ 20 బ్రాండ్స్‌తో టైఅప్ పెట్టుకుంది గూగుల్. అందులో ఇ-కామర్స్ సైట్ ఫ్లిప్‌కార్ట్‌తో పాటు ఎయిర్ ఇండియా, ఇండిగో, పీవీఆర్, ఐనాక్స్, మేక్ మై ట్రిప్ లాంటి కంపెనీల సర్వీస్‌లూ (గూగుల్ వ్యాలెట్ ఫ్యూచర్స్) ఉన్నాయి. ఈ యాప్‌ని వినియోగించుకోవాలనుకునే వాళ్లు సింపుల్‌గా ప్లే స్టోర్‌కి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అయితే...ఈ యాప్‌లో ప్రస్తుతానికి డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ డిటెయిల్స్ సేవ్ చేసుకునే ఫీచర్ మాత్రం అందుబాటులో లేదు.

**గూగుల్ వాలెట్‌లో ఏమేం ఉన్నాయంటే..?**

**సినిమా టికెట్స్ :** పీవీఆర్‌లో కానీ ఐనాక్స్‌లో కానీ మీరో సినిమా టికెట్ బుక్ చేశారనుకుందాం. వెంటనే ఆ ఇ-టికెట్‌ని గూగుల్ వ్యాలెట్‌లో సేవ్ చేసుకోవచ్చు.

**మెట్రో టికెట్స్:** మెట్రోలో ప్రయాణించే వాళ్లు రకరకాల డిజిటల్ వాలెట్స్‌లో టికెట్స్ బుక్ చేసుకుంటారు. ఒక్కోసారి సర్వర్స్ బిజీగా ఉన్నప్పుడు ఇబ్బందిగా అనిపిస్తుంది. అందుకే గూగుల్ వ్యాలెట్ కూడా ఈ మెట్రో టికెట్స్ సర్వీస్‌ని అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్ మెట్రో, కొచ్చి మెట్రోతో పాటు అభిబస్ టికెట్స్ కూడా బుక్ చేసుకునేందుకు వీలవుతుంది.

**గూగుల్‌వాలెట్**

గూగుల్ వాలెట్ ను 2022 లోనే అమెరికాలో గూగుల్ లాంచ్ చేసింది. ఈ యాప్ మరియు సర్వీస్ ను ఇప్పుడు భారతీయ యూజర్ల కోసం కూడా ప్రవేశపెట్టింది. ఇది గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఉచితంగా లభిస్తుంది. ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ యూజర్లు ఎవరైనా ఈ యాప్ ను ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు.




**బోర్డింగ్ పాస్‌లు:** ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగోతోనూ టై అప్ అయింది గూగుల్. ఈ ఎయిర్‌లైన్స్‌కి సంబంధించిన ఆన్‌లైన్ బోర్డింగ్ పాస్‌లను ఈ వాలెట్‌లోనే తీసుకోవచ్చు. ఈ పాస్‌లను వ్యాలెట్‌లో సేవ్ చేసుకోవచ్చు.

**డాక్యుమెంట్స్:** ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినప్పుడు ఒక్కోసారి రివార్డ్ పాయింట్స్ వస్తాయి. డోమినోస్, ఫ్లిప్‌కార్ట్, షాపర్స్‌స్టాప్‌తో గూగుల్ టై అప్ అయింది. ఈ కంపెనీలకు సంబంధించిన రివార్డ్ పాయింట్స్‌ని రిట్రీవ్ చేసుకునే ఫీచర్ ఇందులో ఉంది. ఇక ఈ యాప్‌లోని జీ-మేల్ ఆప్షన్‌ని ఆన్ చేసుకుంటే..మనకి మెయిల్‌కి వచ్చే ఇంపార్టెంట్ టికెట్స్, డాక్యుమెంట్స్ యాప్‌లో కనిపిస్తాయి. ప్రతిసారీ మెయిల్ ఓపెన్ చేసి చూడాల్సిన పని ఉండదు.



**మరి గూగుల్ పే సంగతేంటి..?**

గూగుల్ వాలెట్ అందుబాటులోకి వచ్చినప్పటికీ గూగుల్ పే మాత్రం కంటిన్యూ అవుతుంది. వాలెట్ ద్వారా లావాదేవీలు చేయడానికి వీలుండదు. అందుకే గూగుల్ పే అలాగే ఉంటుంది. ఇప్పటికే ఈ డిజిటల్ వాలెట్‌కి అందరూ అలవాటు పడిపోయారు. సర్వీస్‌లన్నీ డిజిటలైజ్ అవుతున్నందున భారతీయులకు ఆ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వాలన్న ఉద్దేశంతోనే గూగుల్ వాలెట్‌ని తీసుకొచ్చినట్టు కంపెనీ వెల్లడించింది. గూగుల్ పే యథావిధిగా సేవలు కొనసాగిస్తుందని స్పష్టం చేసింది.

**గూగుల్ వాలెట్ మరియు గూగుల్ పే కి తేడా ఏమిటి?**




వాస్తవానికి, యూఎస్‌లో గూగుల్ వాలెట్ నుండి బ్యాంక్ కార్డ్స్ ను యాడ్ చేసుకొని పేమెంట్ లను కూడా నిర్వహించే అవకాశం వుంది. అయితే, ఇండియాలో అందించిన గూగుల్ వాలెట్ లో అటువంటి అవకాశం లేదు. అంటే, గూగుల్ వాలెట్ నుండి కార్డ్స్ లేదా అకౌంట్ లను యాడ్ చేసుకొని పేమెంట్ లను నిర్వహించే అవకాశం ఉండదు.

## టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు మరవలేనివి

**- మచిలీపట్నంలో వర్ధంతికి నివాళులర్పించిన టీడీపీ నేతలు**



మచిలీపట్నం (చైతన్యరథం) : ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు మరవలేనివి అని, దేశం గర్వించదగిన నేతల్లో టంగుటూరి ప్రకాశం పంతులు పేరు కూడా ఉంటుందని టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. సోమవారం టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక కోనేరు సెంటర్ వద్ద టీడీపీ నేతలు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... ప్రకాశం పంతులు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ.... భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చూపిన ధైర్య సాహసాలు ఎనలే నివని అన్నారు. స్వాతంత్ర సమరంలో ముఖ్య పాత్ర పోషించిన పంతులు... జాతిపిత మహాత్మా గాంధీ వద్ద మన్నలు పొందారని గుర్తుచేశారు. తన సంపాదనను పూర్తిగా దేశ సేవ కోసం వినియోగించిన గొప్ప నాయకుడు ప్రకాశం పంతులు అని కీర్తిం చారు. ఏపీకి తొలి ముఖ్య మంత్రిగా పనిచేసి ప్రజల హృదయాలలో ఇప్పటికి చిరస్థాయిగా నిలిచిపోయారని... అలాంటి గొప్ప వ్యక్తి జీవితాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గుమ్మడి విద్యాసాగర్ మాట్లాడుతూ... మన రాష్ట్ర అభివృద్ధికి అనితర సాధ్యమైన సహాయాన్ని అందించిన స్వర్గీయ ప్రకాశం పంతులు సేవలను మనం ఇప్పటికీ ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి. ఫణికుమార్, ధూళి పాళ్ల శ్రీరామచంద్రమూర్తి, సుంకర నరసింహారావు, బొద్దు నాగరాజు, గుమ్మడి విద్యాసాగర్, వెన్న ఫణిరాజ్, సూరిశెట్టి హరికృష్ణ, డి సుబ్బారావు, జుజ్జూరి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు**



**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం):** ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఉపయోగించిన ఫ్లెక్సీ బ్యానర్ అధికార వైసీపీ జెండా కండువా రంగులను పోలి ఉండడం సరైన విధానం కాదని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోడ్‌ను ఉల్లంఘిస్తూ అధికార పార్టీ రంగులను పోలి ఉండే విధంగా బ్యాక్ గ్రౌండ్ ఫ్లెక్సీను ఏర్పాటు చేసి సమావేశాన్ని నిర్వహించడం కోడ్ ఆఫ్ కాంటాక్ట్ కింద వస్తుందని శేషు అన్నారు. కేవలం 200 రూపాయల్లో ఖర్చుపెడితే కొత్త ఫ్లెక్సీ వస్తుందని కానీ ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పాత ఫ్లెక్సీనే ఉపయోగించడం బాధాకరమన్నారు. దీనిపై ఎన్నికల అధికారి దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని శేషు డిమాండ్ చేశారు.

# ఇండియా కూటమికి మమతా బై..బై..?



**♦ నిర్ధారిస్తున్న ఆ నాలుగు అంశాలు**
**♦ మడమ తిప్పడం మమతాకు కొత్తేం కాదు**

**కోల్‌కతా:** జూన్ 4న ఫలితాలు ప్రకటించడానికి మరో రెండు దశలు మాత్రమే మిగిలి ఉన్న లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలకు ఇప్పటికే పోటీ జరిగింది. ఇప్పటికే సగం ఎన్నికలు ముగియడంతో, రాజకీయ నేతలు తమ చాలా జాగ్రత్తగా రాజకీయ క్రీడ ఆడుతున్నారు. వీరిలో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) అధినేత మరియు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఫలితం ఎలా ఉండవచ్చనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సందర్భంగా బెనర్జీ తన పార్టీ తదుపరి దశ గురించి పెద్ద ప్రకటన చేశారు, ఇది రాజకీయ వర్గాల్లో అలజడి సృష్టించింది.
గత సంవత్సరం, అన్ని ప్రధాన ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఇండియా బ్లాక్ అనే మహా కూటమిని ఏర్పాటు చేశాయి. మొట్టమొదట, ఈ కూటమి ఆశాజనకంగా కనిపించింది, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్ మరియు మమతా బెనర్జీతో సహా నాయకులు, బిజెపిని ఓడించడం మరియు దేశాన్ని ఉమ్మడిగా ముందుకు తీసుకెళ్లడం అనే ఒక ముఖ్య లక్ష్యాన్ని మనస్సులో ఉంచుకున్న ఐక్యత యొక్క బలాన్ని ప్రదర్శించారు.

ఎన్నికలకు రోజులు గడుస్తున్న కొద్దీ కూటమిలో చీలికలు వచ్చాయి. కొన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే ఇండియా కూటమికి దూరవవ్వగా.. టిఎంసీ కూడ అటోఇటుగా అదేబాటలో పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. తాజాగా, మమతా బెనర్జీ 'బయటి' నుండి ఇండియా కూటమికి టిఎంసి మద్దతు ఇస్తుందని చెప్పారు. అయితే, టిఎంసి ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలనే తన నిర్ణయంపై కుప్పిగంతలు వేయడం ఇదే మొదటి సారి కాదు. 42 నియోజకవర్గాలను కలిగి ఉన్న పశ్చిమ బెంగాల్‌లో మొత్తం ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగుతోంది, ఇందులో టిఎంసి, బిజెపి, కాంగ్రెస్ మరియు సిపిఐ(ఎం) కీలక నేతలు పోటీలో ఉన్నారు.

**'ఇండియా కూటమికి బయటి నుంచి మద్దతు ఇస్తాం'**

"400 సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతున్నా అది జరగదని ప్రజలు చెబుతున్నారు. బీజేపీ నిండా దొంగల పార్టీ అని దేశం మొత్తం అర్థం చేసుకుంది. మేము కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి బయటి నుండి ఇండియా కూటమికి మద్దతు ఇస్తాము. (పశ్చిమ) బెంగాల్‌లో, మా తల్లులు మరియు సోదరీమణులు ఎప్పుడూ సమస్యలను ఎదుర్కొనేందుకు మా మద్దతును అందిస్తాము. 100 రోజుల ఉద్యోగ పథకంలో పనిచేసే వారికి కూడా సమస్యలు ఎదురుకాకుండా ఉంటాము, "అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటించారు. కాగా పశ్చిమ బెంగాల్‌లోని బెర్హంపూర్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న అధిర్ రంజన్ చౌదరి, ఒకప్పుడు టిఎంసి కంటే బిజెపికే ఓటు వేయాలని ఓటర్లను కోరారు, "నేను ఆమెను నమ్మను. కూటమిని వదిలి పారిపోయింది." అని పేర్కొన్నారు. కూటమిలో అతిపెద్ద జాతీయ పార్టీగా కాంగ్రెస్‌కు ఇటీవలి సందర్భాల్లో మెజారిటీ దెబ్బలు తగులుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో టిఎంసి మరియు గ్రాండ్ ఓల్డ్ పార్టీ అయిన చాలా కాలంగా విభేదిస్తున్నప్పటికీ, కూటమి కోసం వారు కలిసి రావడం కొంత ప్రశాంతతను కలిగిస్తుందని భావించారు. కానీ అలా జరగడం లేదు.

**'కాంగ్రెస్‌కు ఓటు వృథా చేయొద్దు'**

ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ మరియు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) లకు ఓటు వేస్తే చివరికి ఓట్లు చీల్చడం ద్వారా బిజెపికి ప్రయోజనం చేకూరుతుందని మమతా బెనర్జీ అంటున్నారు. కూటమికి మద్దతుపై తన స్వంత వ్యాఖ్యపై వస్తున్న విమర్శలను క్లియర్ చేస్తూ, బెనర్జీ మరసటి రోజు ఇలా అన్నారు, "చాలా మంది ప్రజలు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు. మేం ఇండియా బ్లాక్‌లో ఉంటాం. నేను భారతదేశాన్ని కూటమిగా మార్చాను," అని ఓటర్లు తమ ఓట్లను కాంగ్రెస్ లేదా సీపీఐ(ఎం)కి వేయవద్దని కోరారు.ఇదే మమతా బెనర్జీ ఏప్రిల్‌లో కాంగ్రెస్, వామపక్షాలపై విరుచుకుపడ్డారు. ఈ పార్టీలు బీజేపీతో చేతులు కలిపాయని ఆమె ఆరోపించారు. "పశ్చిమ బెంగాల్‌లో ఇండియా కూటమితో పొత్తు లేదు. విపక్ష కూటమి ఇండియా ఏర్పాటులో కీలక పాత్ర పోషించాను. కూటమి పేరు కూడా నేనే పెట్టాను. అయితే ఇక్కడ పశ్చిమ బెంగాల్‌లో సీపీఐ (ఎం), కాంగ్రెస్‌లు బీజేపీ కోసం పనిచేస్తున్నాయి" టీఎంసీ నేత మమతా బెనర్జీ అన్నారు. బెనర్జీకి సోనియా గాంధీతో మంచి సంబంధాలే ఉన్నప్పటికీ ఆమె పాలనపై అధిర్‌రంజన్‌చౌదరి మరియు అబ్దుల్ మన్నన్‌లతో సహా రాష్ట్రంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిరంతరం విమర్శలు చేస్తూనే ఉన్నారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కుంభకోణంతో సహా టీఎంసీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన అనేక అవినీతి కేసులు ఈ ఎన్నికల సీజన్‌లో కేంద్ర బిందువుగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లోని రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ మరియు సీపీఐ(ఎం)లు నేరాలకు పాల్పడుతూ రాష్ట్ర అభివృద్ధిని అధోగతిలోకి తీసుకెళ్లారని మమతా బెనర్జీ నేతృత్వంలోని పార్టీ విమర్శించడంలో ఏమాత్రం తగ్గడం లేదు.

**టీఎంసీ ఒంటరిగా పోరాడుతుంది**

ఈ సంవత్సరం ప్రారంభంలో, మమతా బెనర్జీ తన పార్టీ పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 42 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు, ఇది ఇండియా కూటమి నుండి తమన పార్టీని తొలగించే మొదటి సంకేతాలలో ఒకటి. ఆమె చెప్పిన కారణం తన సీటు షేరింగ్ ప్రతిపాదనలన్నింటినీ కాంగ్రెస్ తిరస్కరించింది. "నేను వారికి ఏ ప్రతిపాదన ఇచ్చినా, వారు అన్నింటినీ తిరస్కరించారు... అప్పటి నుండి, మేము బెంగాల్‌లో ఒంటరిగా వెళ్లాలని నిర్ణయించుకున్నాము" అని బెనర్జీ చెప్పారు. ఆమె వాదనకు ప్రతిస్పందనగా, కాంగ్రెస్, "పశ్చిమ బెంగాల్‌లో టిఎంసితో గౌరవప్రదమైన సీట్ల భాగస్వామ్య ఒప్పందాన్ని కలిగి ఉండాలనే కోరికను భారత జాతీయ కాంగ్రెస్ పదేపదే ప్రకటించింది. అటువంటి ఒప్పందాన్ని చర్చల ద్వారా ఖరారు చేయాలని, ఏకపక్ష ప్రకటనల ద్వారా కాదని భారత జాతీయ కాంగ్రెస్ ఎప్పుడూ చెబుతోంది" అని ప్రకటించింది. గతంలో కాంగ్రెస్‌తో మమత వైఖరి వల్ల సీట్ల పంపకంపై స్పష్టమైన అసమ్మతి వచ్చింది. గతంలో కాంగ్రెస్ పార్టీ "ఆమెకు వ్యతిరేకంగా ప్రతిరోజూ పోరాడుతోందని" మమతా ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలు మద్దతిచ్చినట్లే ప్రాంతీయ పార్టీలకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వాలని ఆమె కోరింది. "నేను మీకు మద్దతు ఇస్తున్నాను, కానీ మీరు ప్రతిరోజూ నాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అది విధానం కాకూడదు. ఇది అందరి కోసం. మీరు కొన్ని మంచి విషయాలను పొందాలనుకుంటే, మీరు కొన్ని ప్రాంతాలలో మిమ్మల్ని కూడా త్యాగం చేయాలి, "అని మమత ఇంతకు ముందు చెప్పింది.

**ముస్లింలను ప్రసన్నం చేసుకునేందుకు 'కాంగ్రెస్' న్యాయ యాత్ర వ్యూహం**

రాహుల్ గాంధీ తన రెండవ అఖిల భారత ర్యాలీ, భారత్ జోడో న్యాయ్ యాత్రను ప్రారంభించినప్పుడు, ముస్లింలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్న అనేక మార్గాలలో ఇదొకటి అని మమతా బెనర్జీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై కూడా ఆమె సందేహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ 300 స్థానాల్లో (బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న దేశవ్యాప్తంగా) పోటీ చేయాలని నేను ప్రతిపాదించాను, కానీ వారు పట్టించుకోలేదు. ఇప్పుడు ముస్లిం ఓటర్లను రెచ్చగొట్టేందుకు రాష్ట్రానికి వచ్చారు. 300 మంది పోటీ చేస్తే 40 సీట్లు వస్తాయో లేదో నాకు అనుమానంగా ఉంది. వలస పక్షులకు ఈ యాత్ర కేవలం ఫోటో అవకాశం మాత్రమే" అని మమత ఘాటుగా స్పందించారు.

# కాంగ్రెస్ పార్టీకి నిధుల కొరత

**♦ రాష్ట్ర శాఖలదే బాధ్యతన్న అధిష్టానం**
**♦ క్రౌడ్ ఫండింగ్ బాట పట్టిన అభ్యర్థులు**

**న్యూఢిల్లీ:** కన్హయ్య కుమార్ క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈశాన్య ఢిల్లీ నుండి ఇండియా బ్లాక్ అభ్యర్థి కుమార్, 'ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి' విరాళాలు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఒక్క కన్హయ్య కుమార్ మాత్రమే కాదు...కాంగ్రెస్ పార్టీలో చాలా మంది అభ్యర్థులు ఇదే బాట పట్టారు. అనేక మంది కాంగ్రెస్ అభ్యర్థులు నిధులను సేకరించేందుకు క్రౌడ్ ఫండింగ్‌ను ఉపయోగించారని ఏప్రిల్‌లో టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. సురేంద్రనగర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రుత్విక్ మక్వానా మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనకు నిధులు సమకూర్చకపోవడంతో ఈ పద్ధతికి మొగ్గు చూపినట్లు తెలిపారు. నిరాడంబరమైన ఆర్థిక నేపథ్యం నుండి వచ్చిన మక్వానా మీడియాతో మాట్లాడుతూ పార్టీ సీనియర్ వ్యక్తులు, వ్యాపార నాయకులు మరియు ఎన్జీవోల నుండి నిధులు సేకరించినట్లు చెప్పారు. విరాళాలు నేరుగా చిన్న కమిటీలు మరియు బూత్ స్థాయి ప్రాంతాలకు బదిలీ చేశామన్నారు. బీజేపీ గుజరాత్ చీఫ్ సీఆర్ పాటిల్‌పై నవ్‌సారి కాంగ్రెస్ అభ్యర్థి నైషాద్ దేశాయ్ పోటీ చేస్తున్నారు. "నేను అనేక లేఖలు రాసినప్పటికీ పార్టీ నుండి విరాళాలు పొందలేదు. నేను భిక్షాపాత్రను తీసుకువెళ్లి విరాళాల కోసం ప్రజలను సంప్రదించాలని ప్లాన్ చేస్తున్నాను, " అని మహాత్మా గాంధీ వలె దుస్తులు ధరించిన దేశాయ్ చెప్పారు. పోర్‌బందర్‌లోని కాంగ్రెస్ అభ్యర్థి లలిత్ వసోయా.. క్యూఆర్ కోడ్‌లు మరియు అతని బ్యాంక్ వివరాల ద్వారా సోషల్ మీడియా ద్వారా మరియు ప్రచార ర్యాలీలలో విరాళాలు ఇవ్వాలని ప్రజలను




కోరారు. వసోయా మీడియాతో మాట్లాడుతూ, "నేను పార్టీ ఆదేశానుసారం ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను. అయితే, నా దగ్గర డబ్బు లేదు, పార్టీ నాకు ఇవ్వలేకపోయింది. నేను జెట్‌పూర్ చీర పరిశ్రమ వల్ల కలిగే కాలుష్యానికి వ్యతిరేకంగా కూడా పోరాడుతున్నాను, కాబట్టి పారిశ్రామికవేత్తలు నాకు నిధులు ఇస్తారని నేను ఆశించడం లేదు" అని చెప్పారు. రూ.1 నుంచి రూ.100 వరకు విరాళాలు అందాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు తాను 12 బిగాల భూమిని విక్రయించానని, ఈసారి మరిన్ని భూములను అమ్ముతానని వసోయా చెప్పారు.

**కాంగ్రెస్ పార్టీ ఎందుకిలా చేస్తోంది?**

చెల్లించని పన్ను బకాయిల కారణంగా పార్టీ ఖాతాలను అధికారులు స్తంభింపజేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర యూనిట్లు తమ సొంత నిధులను సేకరించుకోవాలని ఆదేశించింది. మార్చిలో పార్టీ తన డబ్బును యాక్సెస్ చేయలేకపోవడం వల్ల క్రౌడ్ ఫండింగ్ వైపు మొగ్గు చూపాల్సి వచ్చిందని కేరళ ప్రతిపక్ష నాయకుడు వీడీ సతీషన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రస్తుత దుస్థితిపై ప్రజలకు సానుభూతి ఉందని, ప్రచార కార్యక్రమాల్లో ఓటర్లు తరచుగా రూ.50 నుంచి రూ.200 వరకు విరాళాలు ఇచ్చారని ఆయన తెలిపారు. షఫీ పరంబిల్ (వడకరలో కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ అభ్యర్థి) మరియు రెమ్యా హరిదాస్ (అలత్తూరుకు యుడిఎఫ్ అభ్యర్థి) ఇద్దరూ క్రౌడ్ ఫండింగ్‌ను ఆశ్రయించారు. కాంగ్రెస్ అభ్యర్థులు క్రౌడ్ ఫండింగ్‌ను ఆశ్రయించడం ఇదే మొదటిసారి కాదు. 2021లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరితబాబు తన ప్రచారం ముగింపు దశలో రూ.2 లక్షలు సేకరించారని చెప్పారు. బాబు కాయంకుళం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

**దేశం కోసం విరాళం**

కాంగ్రెస్ డిసెంబర్‌లో 'దేశం కోసం విరాళం' ప్రచారాన్ని ప్రకటించింది. మహాత్మా గాంధీ చారిత్రాత్మకమైన 'తిలక్ స్వరాజ్ ఫండ్' నుంచి స్ఫూర్తి పొందినట్లు పార్టీ పేర్కొంది. పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే తొలిరోజు రూ.1.38 లక్షలు ఇచ్చారు. జనవరిలో, క్రౌడ్ ఫండింగ్ ద్వారా రూ.10 కోట్లు సేకరించినట్లు పార్టీ తెలిపింది. వందేళ్ల క్రితం 1920-21లో ప్రారంభించిన మహాత్మాగాంధీ చారిత్రాత్మకమైన 'తిలక్ స్వరాజ్ ఫండ్' నుంచి ఈ క్రౌడ్ ఫండింగ్ చొరవ స్ఫూర్తి పొందిందని కాంగ్రెస్ నేతలు చెప్పారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు అక్టోబర్ 2, 2018న పార్టీ 'ఔట్‌రీచ్-కమ్-క్రౌడ్‌ఫండింగ్' ప్రచారాన్ని ప్రారంభించింది, అయితే క్షేత్రస్థాయిలో ప్రచారం పెద్దగా ఊపందుకోలేదు. కాంగ్రెస్ ఆవిర్భవించి 138 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రచారాన్ని ప్రారంభించారు. సమాన వనరుల పంపిణీ మరియు అవకాశాలతో సమృద్ధిగా ఉన్న దేశాన్ని సృష్టించడంలో పార్టీని బలోపేతం చేయడం ఈ చొరవ లక్ష్యం అని సీనియర్ నాయకుడు ఒకరు తెలిపారు. మెరుగైన భారతదేశం కోసం పార్టీ యొక్క శాశ్వత నిబద్ధతకు ప్రతీకగా రూ. 138 చొప్పున విరాళాలు ఇవ్వాలని దాతలు కోరారు. కాంగ్రెస్‌కు నగదు కొరత ఏర్పడిందని, "అత్యంత ధనవంత పార్టీ అయిన బిజెపి ఎన్నికల యంత్రాంగాన్ని" ఎదుర్కోవడానికి డబ్బు కొరతను ఎదుర్కొంటోందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. "మా ప్రారంభ ప్రచారం - 'బెహ్తర్ భారత్ కోసం విరాళం' - భారత జాతీయ కాంగ్రెస్ యొక్క 138 సంవత్సరాల ప్రయాణాన్ని గుర్తుచేస్తుంది. మా చరిత్రను ఆలింగనం చేసుకుంటూ, మెరుగైన భారతదేశం కోసం పార్టీ యొక్క శాశ్వత నిబద్ధతకు ప్రతీకగా, రూ. 138 చొప్పున విరాళం ఇవ్వమని మేము మద్దతుదారులను ఆహ్వానిస్తున్నాము" అని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రచార ప్రారంభానికి ముందు చెప్పారు. కాంగ్రెస్ ప్రయత్నాలను "ప్రజా ధనాన్ని దోచుకోవడానికి మరియు గాంధీలను సంపన్నం చేయడానికి మరో ప్రయత్నం" అని బిజెపి అపహాస్యం చేసింది. ఇటీవల కాంగ్రెస్ ఎంపీకి సంబంధించిన కంపెనీపై ఆదాయపు పన్ను దాడుల సందర్భంగా రికార్డు స్థాయిలో నగదు స్వాధీనం చేసుకున్న విషయాన్ని ఎత్తి చూపింది.

## సాయంత్రం ఐదు గంటలకు
# ఐదో దశలో 56.68 శాతం పోలింగ్

### - పశ్చిమ బెంగాల్లో అత్యధికం



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఐదో దశ ఎన్నికల్లో భాగంగా 8 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ జరిగింది. ఉదయం నుంచి ఓటర్లు బారులుతీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాంతో సాయంత్రం 5 గంటల వరకు సగటున 56.68 శాతం పోలింగ్ నమోదైంది. పశ్చిమబెంగాల్‌లో రికార్డు స్థాయిలో 73 శాతం పోలింగ్ జరిగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం వివరాలను షేర్ చేసింది. ఎన్నికల సంఘం డాటా ప్రకారం.. పశ్చిమబెంగాల్‌లో 73 శాతం, లధక్‌లో 67.15 శాతం, జార్ఖండ్‌లో 61.90 శాతం, ఒడిశాలో 60.55 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 55.80 శాతం, జమ్మూకశ్మీర్‌లో 54.21 శాతం, బీహార్‌లో 52.35 శాతం, మహారాష్ట్రలో అత్యల్పంగా 48.66 శాతం పోలింగ్ నమోదైంది. ముంబైలో ఉదయం నుంచి కూడా పోలింగ్ నిరాశాజనకంగానే సాగింది. అక్కడ సాయంత్రం 5 గంటల వరకు కూడా పోలింగ్ 50 శాతానికి మించలేదు. ముంబై నార్త్‌లో 46.91 శాతం, ముంబై నార్త్ సెంట్రల్‌లో 47.32 శాతం, ముంబై నార్త్ ఈస్ట్ 48.67 శాతం, ముంబై నార్త్ వెస్ట్ 49.79 శాతం, ముంబై సౌత్‌లో అత్యల్పంగా 44.22 శాతం, ముంబై సౌత్ సెంట్రల్‌లో 48.26 శాతం పోలింగ్ నమోదైంది.

# లోయలో పడ్డ వ్యాన్..17 మంది మృతి



**రాయపూర్:** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పికప్ వ్యాన్ అదుపుతప్పి 20 అడుగుల లోతున్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో సుమారు 17 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 25 మంది గాయాలపాలయ్యారు. కవార్ధా లో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. సెమ్హరా గ్రామానికి చెందిన గిరిజనులు తునికాకు సేకరణ కోసం సమీపంలోని అడవికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న పికప్ వ్యాన్ కుక్‌దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహపానీ గ్రామ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా అదుపుతప్పి 20 అడుగుల లోతున్న లోయలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో 17 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. సుమారు 25 మంది గాయాలపాలయ్యారు. ప్రమాద సమయంలో వాహనంలో 35 నుంచి 45 మందిదాకా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు స్థానికుల సాయంతో క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# లైంగిక వేధింపుల కేసులో హెచ్‌డి రేవణ్ణకు బెయిల్

**బెంగుళూరు:** కర్నాటక మాజీ మంత్రి, జేడీఎస్ నేత హెచ్‌డీ రేవణ్ణకు ఇవాళ బెంగుళూరులోని ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరీ చేసింది. లైంగిక వేధింపుల కేసులో ఆయనకు బెయిల్ జారీ చేశారు. హొలెనర్సిపురా పోలీసు స్టేషన్‌లో హెచ్‌డీ రేవణ్ణతో పాటు ప్రజ్వల్ రేవణ్ణపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఎంపీలు, ఎమ్మెల్యేలకు చెందిన ప్రత్యేక కోర్టు ఈ కేసులో విచారణ చేపట్టింది. తాత్కాలిక మధ్యంతర బెయిల్‌ను మంజూరీ చేస్తున్నట్లు కోర్టు చెప్పింది.



# తల్లిని తలుచుకొని మోదీ భావోద్వేగం

- ఆమె ఆశీర్వాదం లేకుండా తొలిసారి ఎన్నికల ప్రచారం
- చివరి రోజుల్లో ప్రభుత్వాసుపత్రిలోనే ఆమెకు చికిత్స



**ఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి విజయం సాధించేందుకు ప్రయత్నాలు చేస్తోన్న భాజపా ముమ్మర ప్రచారం చేస్తోంది. విపక్ష పార్టీలను ఎండగడుతోంది. ఈ క్రమంలో పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ ఇదే అంశంపై మాట్లాడారు. ఈసందర్భంగా తన తల్లి హీరాబెన్‌ను గుర్తు చేసుకున్న ఆయన... ఆమె సాధారణ జీవనం గడిపారని, చివరి రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స పొందారని వెల్లడించారు. "అసలు ఈ బ్రాండ్ అంటే ఏమిటో... అది ఎలా పనిచేస్తుందో నాకు తెలియదు. ప్రజలు నా జీవితం, పని తీరును చూస్తున్నారు. 18 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేశా. పదేళ్లుగా ప్రధానిగా ఉన్నా. నా తల్లి చివరి రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అలాంటప్పుడు దేశానికి బ్రాండ్ అవసరం లేదు. నా జీవితం కొంతవరకు భిన్నంగా ఉంటుందని అర్థం చేసుకోవచ్చు" అని ప్రధాని పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దుస్తుల విషయంలో మాజీ సీఎం తనపై చేసిన ఆరోపణలను ప్రధాని గుర్తు చేసుకున్నారు. "మోదీకి 250 జతల దుస్తులు ఉన్నాయంటూ మాజీ సీఎం అమర్‌సిన్హా చౌధరీ ఆరోపించారు. అది నా రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న అతిపెద్ద ఆరోపణ. అది తప్పైనప్పటికీ.. నాపై వచ్చిన ఆరోపణలను అంగీకరిస్తున్నట్లు నాడు ఓ బహిరంగ సభలో చెప్పాను. రూ.250 కోట్లు దోచుకునే సీఎం కావాలా? 250 జతల దుస్తులున్న ముఖ్యమంత్రి కావాలా? అని ప్రజలను అడిగాను. ప్రజలు మాత్రం 250 జతల దుస్తులున్న సీఎం పనిచేస్తాడంటూ ముక్తకంఠంతో నినదించారు. ఆ తర్వాత నాపై ఆరోపణలు చేసే ధైర్యం ప్రత్యర్థులు చేయలేదు" అని మోదీ పేర్కొన్నారు. ఇదీ చదవండి: అది మనసులో పెట్టుకొనే ఓటేశా: పౌరసత్వం తర్వాత అక్షయ్ కుమార్ తొలి ఓటు కాగా... ప్రతీ ఎన్నికల సమయంలో ప్రధాని తన తల్లి పాదాలు తాకి ఆశీర్వాదం తీసుకునేవారు. కానీ, 2028లో ఆమె కన్నుమూసిన సంగతి తెలిసిందే. తన తల్లిని గుర్తు చేసుకుంటూ... "అమ్మ ఆశీర్వాదం లేకుండా తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నా. ఈ రోజు 140 కోట్ల మంది భారతీయులు, లక్షలాది మంది తల్లుల దీవెనలు నాకున్నాయి. వారు నాపై చూపే అభిమానం, 'ప్రేమలే అండగా ఉన్నాయి" అని భావోద్వేగానికి గురయ్యారు.

# విమానాశ్రయంలో నలుగురు ఉగ్రవాదులు అరెస్ట్



**అహ్మదాబాద్:** గుజరాత్ ఉగ్రవాద నిరోధక స్క్వాడ్ కీలక అరెస్టులు చేసింది. నిషేధిత ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియాతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న నలుగురు ఉగ్రవాదులను అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారంనాడు అరెస్టు చేసింది. వీరిని శ్రీలంక జాతీయులుగా గుర్తించారు. వీరి కార్యకలాపాలు, వ్యూహాలపై మరింత సమాచారాన్ని రాబట్టేందుకు అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఐఎస్ఎస్ఎస్ టెర్రరిస్టుల అరెస్టు నేపథ్యంలో విమానాశ్రయం చుట్టూ భద్రతను మరింత పెంచారు. కాగా, అరెస్టు అయిన నలుగురు ఐఎస్ ఉగ్రవాదులను ఇంటరాగేషన్ కోసం గుర్తుతెలియని ప్రాంతానికి తీసుకువెళ్లినట్టు సమాచారం. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ వద్ద ఉగ్రవాదుల సంచారం వెనుక కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు. క్వాలిఫైయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌ల కోసం మూడు ఐపీఎల్ టీమ్‌లు విమానాశ్రయానికి చేరుకోవడానికి ముందు ఐఎస్ ఉగ్రవాదులను గుజరాత్ ఏటీఎస్ ఈ అరెస్టులు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# హింసను రెచ్చగొట్టే యాడ్స్‌ను ఆమోదించిన మెటా సంస్థ

### - యాడ్స్‌ను రెగ్యులేట్ చేయడంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టా విఫలం



**న్యూఢిల్లీ:** ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే న్యూస్ కోసం సోషల్ మీడియాపై జనం ఎక్కువగా ఆధారపడుతున్నారు. దీన్నే ఆధారం చేసుకుని .. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌కు చెందిన మెటా సంస్థ.. ఏఐ ఆధారిత పొలిటికల్ యాడ్స్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ఓ నివేదిక ద్వారా తెలిసింది. ఎన్నికల వేళ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, మతపరమైన హింసను ప్రేరేపించేలా మెటా సంస్థ ప్రయత్నిస్తున్నట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనం రాసింది.

ముస్లింలను టార్గెట్ చేసే రీతిలో దుర్భాషలాడుతూ కొన్ని యాడ్స్ ఫేస్‌బుక్‌లో దర్శనం ఇస్తున్నట్లు రిపోర్టులో వెల్లడించారు. చీడ పురుగును కాల్చివేద్దాం , హిందువుల రక్తం చిందుతోంది, ఈ వలసవాదుల్ని తరిమేద్దాం అన్న స్లోగన్స్ ఎఫ్‌బీలో కనిపిస్తున్నాయి. రాజకీయ నాయకులపై తప్పుడు సమాచారం చేరవేస్తున్నారని ఆ నివేదికలో తెలిపారు. ప్రతిపక్ష నేతను హతమార్చాలని, హిందువులను ఇండియా నుంచి వేరు చేయాలని ఆ నేతను ఉద్దేశిస్తూ ఓ పోస్టు చేశారని, దాని పక్కనే పాకిస్తాన్ జెండా ఉన్నట్లు కూడా యాడ్స్‌ను ప్రచారం చేస్తున్నట్లు నివేదికలో ఆరోపించారు. విషపూరిత యాడ్స్‌ను క్రియేట్ చేసి మెటా యాడ్ లైబ్రరీకి అప్పగించారని, ఫేస్‌బుక్-ఇన్‌స్టాగ్రామ్ డేటాబేస్ నుంచి ఆ యాడ్స్‌ను పబ్లిష్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియా సివిల్ వాచ్ ఇంటర్నేషనల్, కార్పొరేట్ అకౌంటబులిటీ సంస్థ ఇకో ఆ యాడ్స్‌ను తప్పుపట్టింది. రిపోర్టును తయారు చేసిన పరిశోధకులు మొత్తం 22 యాడ్స్‌పై స్టడీ చేశారు. ఇంగ్లీష్, హిందీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ భాషల్లో ఆ యాడ్స్ ఉన్నాయి. వాటిని మెటాకు అందజేశారు. దీంట్లో 14 యాడ్స్‌ను మెటా అప్రూవ్ చేసింది. అయితే ఏఐతో మ్యానిపులేట్ చేసిన ఇమేజ్‌లు ఉన్న యాడ్స్‌ను డిటెక్ట్ చేయడంలో మెటా సిస్టమ్స్ విఫలమైనట్లు తేలింది. ఏఐ ఆధారిత కాంటెంట్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నట్లు మెటా కంపెనీ చెబుతున్నా.. వాస్తవానికి ఆ యాడ్స్‌ను నియంత్రించడంలో ఆ కంపెనీ విఫలమైనట్లు తెలుస్తోంది.

విద్వేషపూరిత మెసేజ్‌లను వ్యాప్తి చేస్తూ మెటా సంస్థ లాభాలు పొందుతున్నట్లు ఇకో సంస్థ ప్రచారకర్త మొయిన్ హమ్మద్ తెలిపారు. ఎవరు ఎటువంటి యాడ్స్ ఇచ్చినా.. డబ్బు కోసం మెటా సంస్థ ఆ యాడ్స్ గురించి తెలుసుకోకుండానే పబ్లిష్ చేస్తున్నట్లు ఆరోపించారు. రాజకీయాలకు, ఎన్నికలకు సంబంధించిన యాడ్స్‌ను గుర్తించడంలోనూ మెటా విఫలమైనట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి మెటా పాలసీ ప్రకారం పొలిటికల్ యాడ్స్‌ను ముందుగా పరిశీలించిన తర్వాతే వాటిని ప్రచురణకు ఇవ్వాలి. కానీ దీనికి భిన్నంగా మెటా మార్కెటింగ్ నడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కీలకమైన ఎన్నికల వేళ విష ప్రచారాన్ని, తప్పుడు సమాచారాన్ని అడ్డుకునే శక్తి మెటా వద్ద లేదని తెలిసినట్లు హమ్మద్ తెలిపారు. ఏఐ ఆధారిత ఇమేజ్‌లను కూడా మెటా గుర్తించలేకపోతున్నట్లు ఆయన ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నప్పుడు.. మెటా సంస్థను ఎలా నమ్మగలమని ఆయన ప్రశ్నించారు.